# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 22-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 261 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్

హైడ్రా. తెలంగాణ రాజకీయాలు హైడ్రా చుట్టూ తిరుగుతున్నాయి. మూసీ పునరుజ్జీవం కోసం సీఎం రేవంత్ ప్రతిపాదనల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయంగా ఈ అంశంలో సవాళ్లు మొదలయ్యాయి. ఇదే సమయంలో హైడ్రా ఇప్పటి వరకు చేసిన కూల్చివేతలు.. ఇక చేపట్టనున్న కార్యాచరణ పైన కమిషనర్ రంగనాధ్ క్లారిటీ ఇచ్చారు.

### మరో వివాదంలో పాడి కౌశిక్ రెడ్డి

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కౌశిక్ రెడ్డి తన సతీమణి, కుమార్తెతో కలిసి రీల్స్ చేసిన వీడియోలు సోషల్ మీడియాల్లో పంచుకోవడం వివాదానికి దారి తీసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎక్స్ వేదికగా ఈ పోస్టులు చేశారు. దీంట్లో తన సతీమణి శాలిని పుట్టిన రోజు సందర్భంగా పోస్టు చేసిన వీడియో వివాదానికి తెరతీసింది.

## రాష్ట్రం అభివృద్ధి వైపు నడవాలంటే

# పోలీసులు కీలకం







### - సీఎం రేవంత్

హైదరాబాద,అక్టోబర్21,(నిజం చెపుతాం) విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం రేవంత్ నివాళులు అర్పించారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని, పండుగల నిర్వహణలో శాంతిభద్రతలను కాపాడడంలో అలసత్వం వద్దని సూచించారు.సైబర్ క్రైం ఛేదనలో తెలంగాణ విధానాన్ని కేంద్రం కూడా మెచ్చుకుందని గుర్తు చేశారు.రేవంత్ కీలక వ్యాఖ్యలుశాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని అభినందించారు. రాష్ట్రంలో క్రైం రేటును నియంత్రించేందుకు ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంటోందని రేవంత్ వివరించారు. గంజాయి, డ్రగ్స్ కట్టడికి టీజీ న్యాబ్ ఏర్పాటు చేసామని గుర్తు చేసారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.కఠినంగా ఉండాల్సిందేతీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమని రేవంత్ ప్రశంసించారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. పంజాబ్ రాష్టంలో డ్రగ్స్ వినియోగం పెరిగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా కంట్రోల్ చేసేందుకు టీజీఎన్ఏబీను ఏర్పాటు చేశామని గుర్తు చేసారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన ముఖ్యమంత్రి.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. సహించేది లేదుఇదే సమయంలో రేవంత్ ప్రార్ధనా మందిరాల పైన దాడులు చేస్తున్న వారిని హెచ్చరించారు.మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని రేవంత్ ఆదేశించారక్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు.



### ఈ నెల 23న వయనాడ్‌లో

### ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు

- నేడు మల్లికార్జున ఖర్గేతో ప్రియాంక గాంధీ భేటీ
- నామినేషన్ కార్యక్రమానికి హాజరుకానున్న ఖర్గే, సోనియా, రాహుల్, పార్టీ నేతలు
- కల్పేట బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక ర్యాలీ

వయనాడ్,అక్టోబర్21,(నిజం చెపుతాం) ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ ఈ నెల 23న వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నిక కోసం నామినేషన్ దాఖలు చేయనున్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి రాహుల్ గాంధీ పోటీ చేశారు. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ నుంచి కూడా ఆయన పోటీ చేసి గెలిచారు. వయనాడ్ లోక్ సభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. దీంతో వయనాడ్ లోక్ సభకు ఉపఎన్నిక అనివార్యమైంది.ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబానికే చెందిన ప్రియాంక గాంధీని బరిలోకి దింపుతోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రకటన చేసింది. ఈ నెల 23న ఆమె నామినేషన్ దాఖలు చేయనున్నారు. ప్రియాంక గాంధీ ఈ రోజు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు.ప్రియాంక గాంధీ నామినేషన్‌కు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఎదుట యూడీఎఫ్ కూటమి అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ నేతలు వెల్లడించారు. అంతకంటే ముందు ఉదయం 11 గంటలకు కల్పేట కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ రోడ్డు షో నిర్వహిస్తారు.

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రహస్య స్నేహితుడు: కేటీఆర్

### - విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశముందన్న కేటీఆర్

- గ్రూప్ 1 విద్యార్థులు కోరితే తాము కోర్టులో కేసు వేశామన్న కేటీఆర్
- జర్నలిస్టులను తాను అవమానించానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన


హైదరాబాద్,అక్టోబర్21(నిజం చెపుతాం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూల్చేస్తారంటూ బండి సంజయ్ బాధపడిపోతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగి 20 రోజులైనా ఎవరూ మాట్లాడటం లేదన్నారు. కర్ణాటకలో తమ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తోందని అక్కడి సీఎం సిద్ధరామయ్య చెబుతున్నారని, ఇక్కడ మాత్రం బీజేపీ, కాంగ్రెస్ రహస్య స్నేహాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు.మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కర్ణాటకలో అంతపెద్ద వాల్మీకి స్కాం జరిగి... అందులో తెలంగాణ కాంగ్రెస్ నేతల హస్తం ఉంటే ఇప్పటి వరకు ఒక్క అరెస్ట్ ఎందుకు జరగలేదో చెప్పాలన్నారు. అమృత్ స్కాంలో సీఎం బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చి అవినీతి చేస్తున్నారని తాను కేంద్రమంత్రికి లేఖ రాసినా ఇప్పటికీ స్పందించలేదన్నారు. ఎవరికి ఎవరు దోస్తులో ప్రజలకు అ న్నీ తెలుసని వ్యాఖ్యానించారు. అవసరమైనప్పుడు అన్ని బయటపడతాయన్నారు.



**విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశం..**

**ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ.300 యూనిట్లు దాటితే ఫిక్స్ డ్ ఛార్జీలు రూ.10 నుంచి ఏకంగా రూ.50 పెంచాలని ప్రతిపాదన చేశారని మండిపడ్డారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అన్నారు. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.**

# సాగర్ గేట్లు ఎత్తివేత..



నాగార్జున సాగర్, అక్టోబర్21,(నిజం చెపుతాం) పై నుంచి వరద పెరగడంతో నాగార్జునసాగర్ నీటి సామర్థ్యం గరిష్ఠస్థాయికి చేరుకుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలుతున్నారు.ఎగువ నుంచి 2 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు వస్తోంది. అధికారులు ప్రాజెక్ట్ 20 క్రస్ట్ గేట్లు ఎత్తి 2 లక్షల 2 వేల క్యూసెక్కుల నీటిని కింది విడుదల చేస్తున్నారు. అలాగే సాగర్ కూడి కాలువకు 6 వేల క్యూసెక్కులు, ఎడమ కాలువకు 6 వేల క్యూసెక్కుల నీరును వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 28 వేల క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీకి 2 వేలక క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఇటు వరద కాలువకు 400 క్యూసెక్కులు వదులుతున్నారు. ఈ సంవత్సరం కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోయాయి. జూరాల, శ్రీశైలం, పులిచింతల నెల క్రితమే నిండిపోయాయి. నాగార్జునసాగర్ గరిష్ఠ నీటి సామర్థ్యం 885 అడుగులు ఉండగా.. ప్రస్తుతం 884 అడుగుల వరకు నీరు ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పర్యాటకులు భారీగా వస్తున్నారు. ఆదివారం నాగార్జునసాగర్ వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భారీగా పర్యాటకులు వచ్చారు.పారుతున్న నీటిని చూస్తూ ఎంజాయ్ చేశారు. బుద్ధవనం, నాగార్జునకొండ మ్యూజియం, సమ్మక్క సారక్క, ప్రధాన డ్యాం, శివాలయం ఘాట్, పవర్‌హౌస్, అనుపు, కొత్త వంతెన, పాత వంతెన, ప్రధాన గేట్లు, కొత్త బ్రిడ్జి వద్ద పర్యాటకుల రద్ది కనిపించింది. పర్యాటకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. మరోవైపు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ బస్సులు నడుపుతోంది.శ్రీశైలం ప్రాజెక్టు గేట్ కూడా ఎత్తారు. జూరాల ప్రాజెక్టుకు వరద పరవళ్లు తొక్కుతుండటంతో 23 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.949 టీఎంసీల నిల్వ ఉన్నది. కరీంనగర్ జిల్లాలోని లోయర్ మానేర్ డ్యామ్‌కు వరద పెరగడంతో ఆదివారం ఉదయం అధికారులు రెండు గేట్లు ఎత్తారు.

# ఈ నెల 24న ఏపీ, తెలంగాణ అపరిష్కృత అంశాలపై కేంద్ర హెూంశాఖ కీలక సమావేశం

- రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు
- ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్న పలు అంశాలు
- తరచుగా సమావేశాలు నిర్వహిస్తున్న కేంద్ర హెూంశాఖ

హైదరాబాద్,అక్టోబర్21,(నిజం చెపుతాం) ఏపీ, తెలంగాణ మధ్య విభజన సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లయినప్పటికీ, ఇంకా అనేక అంశాలు ఓ కొలిక్కి రావాల్సి ఉంది. ఈ అపరిష్కృత అంశాలపై కేంద్ర హెూంశాఖ చొరవ తీసుకుని సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. తాజాగా, ఈ నెల 24న కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భేటీలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనే ఈ సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ సీఎస్ కు కేంద్ర హెూంశాఖ సమాచారమిచ్చింది. ఈ సమావేశంలో పలు కేంద్ర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు... విద్యుత్, రహదారులు, ఉక్కు, వ్యవసాయం తదితర శాఖల కార్యదర్శులు కూడా పాల్గొంటారు. ఇటీవల ఏపీ



సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాలను కలిసి విభజన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర హెూంశాఖ తాజాగా సమావేశం ఏర్పాటు చేసింది.

# బెల్ట్ షాపులలో మద్యం విక్రయించిన చట్టరీత్యా చర్యలు



బెల్ట్ షాపు నిర్వాహకులకు హెచ్చరికలు చేసిన సీఐ మన్మథ కుమార్

చౌటుప్పల్,అక్టోబర్ 21(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆశయం,ఆలోచన మేరకు మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలన్న నిర్ణయం మేరకు సోమవారం స్వచ్ఛందంగా తాళ్లసింగారం గ్రామంలో మహిళలు,స్థానిక పోలీసులు మరియు నాయకుల సహకారంతో బెల్ట్ షాప్ యజమానులను హెచ్చరించారు.నేటి నుండి మన గ్రామంలోని బెల్టుషాపులో మద్యము అమ్మినచో చట్టారీత్య చర్యలు తీసుకోవాలని మహిళలు పోలీసు వారిని కోరారు.దీనికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ స్పందించి బెల్ట్ షాప్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం అమ్మినా వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ,ఎస్ఐ లక్ష్మయ్య,మహిళా సంఘం అధ్యక్షులు బడిగే కవిత,దొనకొండ మంజుల,సుక్క సంగీత, సుజాత,మందారి మార్కు,డి.బాలయ్య,నల్ల గణేష్,ఊదరి నరసింహ,దొనకొండ కృష్ణ,దొనకొండ నరసింహ,మట్టపల్ల శ్రీశైలం,సుక్క నరసింహ,మారయ్య సుక్క కృష్ణ, జనార్ధన్,అంజయ్య, లక్ష్మయ్య,ఓలమ్మ, జయమ్మ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చాలి



2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువను ఆధారంగా మూడు రెట్లు ఇవ్వాలని డిమాండ్

ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న భూనిర్వాసితుల సంఘం నాయకులు

వలిగొండ అక్టోబర్ 21 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో స్థానిక చౌటుప్పల్ ఆర్డీవో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో ప్రభుత్వం 40 కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ, చౌటుప్పల్, భువనగిరి ప్రాంతాల్లో 28 కిలోమీటర్లకు పరిమితం చేయడం కార్పొరేట్ దివిస్ యాజమాన్యానికి తలొగ్గడమేనని అన్నారు. ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఇతర ప్రాంతాల్లో భూములను కొనివ్వాలని బహిరంగ మార్కెట్ విలువను ఆధారం చేసుకొని రైతులకు మూడు రెట్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని భూ నిర్వాసితులకు అండగా ఉంటామని చెప్పి నేడు రైతుల గోస పడుతున్నా జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. భూ నిర్వాసితులకు అండగా ఉంటారా? కార్పొరేట్ అధిపతులకు అండగా ఉంటారా?? తేల్చుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నియోజకవర్గ నాయకులు దబ్బటి రాములు, నాగేల్లి దశరథ, సిపిఎం మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, మండల నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు లక్ష్మమ్మ, గాజుల బాలమణి, జక్కుల మత్స్యగిరి, సోలిపురం మల్లారెడ్డి, బోగుల సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి రామకృష్ణారెడ్డి తదితర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)



మిర్యాలగూడ అక్టోబర్ 21 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ఈరోజు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొని పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “పోలీసు సిబ్బంది తమ జీవితాలను త్యాగం చేసి ప్రజలకు రక్షణగా నిలుస్తుంటారు. అలాంటి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం గర్వకారణం,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన గిరిజన విద్యార్థి సంఘాలు: లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ ..నాయకుల అరెస్టు



మిర్యాలగూడ అక్టోబర్ 21 (నిజం న్యూస్)

హైదరాబాద్, ఈరోజు: లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ, రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇంటిని ముట్టడించారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు దీరావత్ కోటియా నాయక్ నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పోలీసులు పెద్ద ఎత్తున మొహరించి, నిరసనకారులను అడ్డుకోవడానికి చర్యలు తీసుకున్నారు. ఆందోళనకారులను చట్టవ్యతిరేక చర్యలుగా భావించి, అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.నిరసనకారులు పోలీసుల జోక్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ, “ఎంత అరెస్టులు చేసినా, లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చేదాకా మా పోరాటం ఆగదు” అని స్పష్టం చేశారు. “జై గిరిజన విద్యార్థి సంఘం! జై లంబాడి! జై సేవాలాల్! జై మేరమ్మ!” అంటూ నినాదాలు గుప్పించారు.ఈ సందర్భంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దీరావత్ కోటియా నాయక్ మాట్లాడుతూ, లంబాడీలకు సముచిత గుర్తింపు రాకపోతే పోరాటం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.

## సిపిఐఎం 21వ మహాసభల సన్నాహక సమావేశంలో కీలక చర్చలు



మిర్యాలగూడ అక్టోబర్ 21 (నిజం న్యూస్)

నల్లగొండ: సిపిఐఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభలు విజయవంతంగా జరగడానికి నిర్వహించిన సన్నాహక సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగన్న, మాజీ జిల్లా చైర్మన్ సిడి రవికుమార్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో, గత 20 మహాసభల సఫలతలు, వాటి నుండి పొందిన అనుభవాలు, మరియు సదరు మహాసభలు నిర్వహణలో పునరాలోచనలకు సంబంధించిన విషయాలను సమీక్షించారు. జూలకంటి రంగన్న మాట్లాడుతూ, “మునుపటి మహాసభల సమయంలో నాయకులు చేసిన వ్యాఖ్యలు మరియు ఆహ్వానాల ఆధారంగా ఈ సారి మరింత ఉత్సాహం మరియు సమర్థతతో ముందుకు సాగాలి” అని పేర్కొన్నారు.సంఘటనా కార్యక్రమాలలో పౌరుల భాగస్వామ్యం, కార్యక్రమాల ప్రణాళిక, మరియు అనేక ఇతర అంశాలను ప్రస్తావిస్తూ, నాయకులు మొత్తం పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 21వ మహాసభల ఏర్పాటుకు గట్టి వేదికను ఏర్పాటు చేయాలని వారు నిర్ణయించారు.ఈ సమావేశం ద్వారా, సిపిఐఎం పార్టీ తమ కార్యాచరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆశిస్తోంది.

## మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలి: మంద శంకర్ మాదిగ



యాదగిరిగుట్ట,అక్టోబర్21 (నిజంచెపుతాం)

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని. ఎంఎస్పి, ఎమ్మార్పియాస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు బూడిద జానీ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియాస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ లు హాజరై మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ..మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిందని తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు. నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, గోపాల్ దాస్ యాదగిరి, ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షులు కొల్లూరు హరీష్, ఆకారపు లక్ష్మినారాయణ,వంకరి శ్రీకాంత్,బొల్లారం రవితదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి..ఎండి.యూసుఫ్



రాజాపేట అక్టోబర్ 21(నిజంచెపుతాం)

భద్రాద్రి కొత్తగూడెం జర్నలిస్టు నిట్ట సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.యూసుఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలోని (టీజేయూ) మండల అధ్యక్షులు భూపతి శీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ పై జరిగిన దాడిని టీజేయూ కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు . జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి పెంట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మీస వెంకటేశం, కమిటీ సభ్యులు బూడిద నరేష్ తిరునగరి నరేష్ పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబు రామ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 21(నిజం చెపుతాం)

భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజు బొల్లెపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం చేసిన సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేసిన భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావ్,వైస్ చైర్మన్ కమిటీ డైరెక్టర్లు అదేవిధంగా బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య,మాజీ ఎంపీటీసీ గడ్డమీది వీరస్వామి గౌడ్, పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బొల్లేపల్లి గ్రామానికి చెందిన ఒక సామాన్య కార్యకర్తకు ఇలాంటి గొప్ప అవకాశం రావడం చాలా సంతోషమని కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తను పార్టీ ఏ రోజైనా గుర్తించి న్యాయం చేస్తది అనడానికి ఇదే నిదర్శనం అని కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించడంలో మాన ప్రియతమ నాయకులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అని వారు ఎప్పుడు ముందుంటారు,ప్రతి కార్యకర్తలను వెనుదట్టి ముందుకు నడిపిస్తారు ఇలాంటి మంచి మనసున్న స్వభావి భువనగిరి ఎమ్మెల్యేగా రావడం భువనగిరి నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఇంతటి అవకాశాన్ని మా ఊరికి ఇచ్చినందుకు బొల్లేపల్లి ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరపున ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గోదా మల్లేశం గౌడ్,పంజాల సత్యనారాయణ,నాంపల్లి మల్లేశం,కృష్ణారెడ్డి,గుండు కృష్ణ,హరి శంకర్,మాద సత్యనారాయణ,అశోక్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు కొండల్, బాలస్వామి,ప్రభాకర్,లక్ష్మణ్,సురేష్,సందల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మోటకొండూరు: అక్టోబరు 21(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లామోటకొండూరు మండల కేంద్రం నుండి చాడ గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల వరకు నిర్మాణం చేయబోయే బీటీ రోడ్డు పనుల శంకుస్థాపనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి బీటీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరం



రాజాపేట,అక్టోబర్ 21(నిజంచెపుతాం)

రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకుల సోమవారం శిక్షణ శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి మిషన్ భగీరథ డీఈ అరుణ కుమారి హాజరై మాట్లాడుతూ. గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.నాగవేణి, ఎంపీ ఓ కిషన్,మిషన్ భగీరథ ఏ ఈ వెంకటరమణ, అధికారులు మరియు మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గిరిజన విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**దాతృత్వ హృదయంతో మానవత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

మిర్యాలగూడ అక్టోబర్ 21 (నిజం న్యూస్)

నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేత నల్లగొండ: దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన రూపవత్ శిరీష (15), తొమ్మిదో తరగతి విద్యార్థిని, పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి మిర్యాలగూడ ఆస్పత్రి ద్వారా నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించబడింది.



శిరీష చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుది శ్వాస విడిచింది.ఈ విషాద సంఘటనపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. శిరీష మృతి పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు.వారు పేర్కొన్నది ఏమిటంటే, ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఇలా ఆత్మహత్యకు పాల్పడడం విచారకరమని, విద్యార్థులకు సక్రమమైన సాయం అందించడం అవసరమని పిలుపునిచ్చారు. ఆర్థిక సహాయం వెంటనే అందించడం కోసం చర్యలు చేపట్టారు.నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ ద్వారా శిరీష తల్లిదండ్రులకు రూ.50,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మానవత్వం మరోసారి ప్రత్యక్షమైంది.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు మానసిక స్థైర్యం కల్పించడం సమాజ బాధ్యతగా మంత్రివర్యులు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే అందరి సహకారం ఉండాలి.. ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్



వేములపల్లి అక్టోబర్ 21 (నిజం న్యూస్)

వేములపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్

వేములపల్లి మండల కార్యాలయం నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు... అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం , రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు... గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శి ల పాత్ర చాలా కీలకం అని అన్నారు.. వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికం కావున ధాన్యం కొనుగోలు విషయంలో , రైస్ మిల్లర్లకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే ఈ ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

## పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి




సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్

ఆలేరు అక్టోబర్ 21 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ లో పట్టణ రెండవ మహాసభ ను నిర్వహించడం జరిగింది.ఈ మహా సభకు ముఖ్య అతిథగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ హాజరై మాట్లాడుతూ ఆలేరులో వేలాది మంది యువత ఉపాధి నిమిత్తం రోజువారీ కూలీ చేస్తూ హైదరాబాద్ కు పోయి వస్తున్నారని,గత 30 సంవత్సరాలుగా ఎంపీలు,ఎమ్మెల్యేలు ఆలేరు ప్రాంతంలో ఏ ఒక్క పరిశ్రమ స్థాపన కోసం కృషి చేయలేదని,అనేక వృత్తులు దెబ్బతిని యువతి యువకులు నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని అన్నారు.ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను స్థాపనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి ఐసీయూ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని,అత్యవసర సేవలు లేకపోవడం వల్ల జాతీయ రహదారిపై జరిగే అనేక ప్రమాదాల వల్ల గాయపడిన వారికి ఆసుపత్రికి వచ్చినప్పటికీ ప్రాథమిక చికిత్స చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ప్రజా సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మూటకొండూర్ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు,పట్టణ నాయకులు మొరిగాడి రమేష్,గానగని మల్లేశం,వడ్డెమాన్ బాలరాజు,మండల నాయకులు నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,చెన్న రాజేష్, భువనగిరి గణేష్,కాసుల నరేష్,వడ్డెమన్ విప్లవ్,మాదని నవీన్,ఎండీ అమీర్, ఎండీ మతిన్,ఎండీ ఖలీల్,ఎండీ.అఖిల్,సాయిని కళ్యాణ్,కట్కమ్ సుదర్శన్,కోరుటూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎన్.ఆర్ 15048 వరి ఉత్పత్తి మరియు మార్కెటింగ్ సేకరణపై ఎఫ్.పి.ఓల సమీక్ష సమావేశం



వ్యవసాయ పంటల ఉత్పత్తిలను పెంచుదాం...కలిసి గట్టుగా మార్కెటింగ్ చేద్దాం...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 21(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్.వి హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో బైబ్యాక్ కంపెనీ:దక్కన్ ముద్రా వారి సహకారంతో జీకాట్,పీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆర్.ఎన్.ఆర్ 15048 వరి ఉత్పత్తి మరియు మార్కెటింగ్ సేకరణపై ఎఫ్.పి.ఓల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య మాట్లాడు తూ...ఈ కార్యక్రమంలో స్థానిక ఎఫ్పిఓలు అజీవ,నేలతల్లి,ఆదర్శ ఎనబావి, దేవరుప్పుల,ఈరవెన్ను, పోచన్నపేట ,హసన్పర్తి,జగదేవ్పూర్, మందపూర్,ఆలేరు ఎఫ్పిఓ,భువనగిరి ఎఫ్పిఓల డైరెక్టర్స్ పాల్గొని రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సభ్యులు లేదా ఖరీఫ్ సీజన్లో 300 ఎకరాల్లో రైతులు పండించిన ఆర్.ఎన్.ఆర్ 15048 రకం వరి పంట కు ఊష తీరిగే రోగం (స్టెంబోరర్) వచ్చింది కావున యూనివర్సిటీ సైంటిస్ట్ పిలిచి ప్రాబ్లం తెలుసుకోని రబీ సీజన్ లో రాకుండా జాగ్రత్తలు తీసుకోని పంటలను రక్షించాలి,వరి ధాన్యం సాగు గురించి క్లుప్తంగా సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో పీస్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.నిమ్మయ్య,జీకాట్ సంస్థ డైరెక్టర్ వి.కె రాజు,దక్కన్ ముద్రా కంపెనీ డైరెక్టర్,దక్కన్ ముద్రా కంపెనీ మరియు ఎఫ్.పి.ఓల కోఆర్డినేటర్ గిరిబాబు,న్యాస్థా గ్రామోజ్వల సోల్యూషన్ సీఇఓ భార్గవి,దక్కన్ ముద్రా కంపెనీ అగ్రనమిస్టు జె వికాస్,ఎఫ్.పి.ఓల డైరెక్టర్లు,సిఇఓలు,సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదే మృతి



మోటకొండూరు:అక్టోబర్ 21(నిజం చెపుతాం)

పిడుగు పాటుకు పాడి గేదే మృతి చెందిన ఘటన మోటకొండూర్ మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి బొట్ల ఐలుమలు తండ్రి మల్లయ్య అనే రైతు పాడి గెద పిడుగు పాటుకు గురై మృతి చెందడం జరిగింది. గేదె విలువ సుమారు ఒక లక్ష రూపాయల 10 వెలు ఉంటుందని రైతు ఐలుమల్లు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం ఐలుమల్లు ను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉపాధ్యాయులకు పిఆర్టియు సభ్యత్వం అందజేత



రాజాపేట,అక్టోబర్21(నిజంచెపుతాం)

రాజపేట మండల లో 2024 డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పిఆర్టియు రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి సభ్యత్వాలు అందజేసి, సంఘంలో చేర్చుకోవడం జరిగింది.అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని. పిఆర్టియు సంఘంలో సభ్యత్వం ఒక వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరమేష్,శశి కుమార్,రాజపేట మండల శాఖ అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు,ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు,పాత కోటి మధు,గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి



మోటకొండూరు: అక్టోబరు 21(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పబ్బతి మహిపాల్ రెడ్డి గారి తాత పబ్బతి పెద్ద నర్సింహ రెడ్డి గారు ఇటీవల మరణించడంతో ఈ రోజు వారి దశదిన కర్మలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళు లు అర్పించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో చాడ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,ఆకుల శ్రీనివాస్,చాడ మాజీ ఉపసర్పంచ్ బె%శీ%జ్జనికి మహేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పబ్బతి జయంత్ రెడ్డి వనం శ్రీధర్,గుర్రాల పాండు,రాజబోయిన మధు,గుర్రాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ అక్టోబరు: 21(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హెూదాల్లో పనిచేస్తు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల చిత్ర పటాలకు సిఐ పి సోలోమన్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు. అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు.ఎఏస్సై సైదులు,పోలీస్ కానిస్టేబుళ్లు,మహిళా కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో సైబర్ నేరాలు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించిన సిఐ సోలోమన్ రాజు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ అక్టోబరు 21(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు గ్రామ ప్రజలతో సిఐ పి సోలోమన్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై మరియు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలు చెప్పొద్దూ అని సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మహిళలు, యువత,పోలీస్ సిబ్బంది రంగం శ్రీను,కప్పర హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా పిఎస్ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి కుమారుడి నిశ్చితార్థ వేడుకలు



హాజరైన రాజకీయ ప్రముఖులు..

యాదగిరిగుట్ట, అక్టోబర్21 (నిజంచెపుతాం) యాదగిరి గుట్ట మండల పిఎసిఎస్ ఛైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి కుమారుడు వినీత్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి కూతురి నిశ్చితార్థం కార్యక్రమం భువనగిరి లోని న్యూ వివేరా కన్వెన్షన్ లొ ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ ఛైర్మెన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులుపాల్గొన్నారు.

## మాడుగులపల్లి గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మాడుగుల పల్లి మండలం అక్టోబర్ 21 (నిజం న్యూస్)

మాడుగుల పల్లి మండలంలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు చేయడం అయినది విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు దామిడి గోపాల్ రెడ్డి ఎరుకల వెంకన్న నరసింహ సతీష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగ నియామకాలల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అన్యాయం చేసే జీవో 29ను రద్దు చేయాలి



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం........బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 21 (నిజం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్1 నియామకాలకు సంబంధించి కొత్తగా టీజీపీఎస్సీ తీసుకొచ్చిన జీవో 29 వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఓపెన్ కేటగిరీలో రిజర్వేషన్ వర్గాలకు ఉద్యోగాలు రాకుండా ఈ జీవో తీసుకువచ్చారని, ఈ జీవో 29వల్ల మెరిట్ బీసీ విద్యార్థులు కూడా రిజర్వేషన్ల కోటా కిందకు వెళతారని దీని వల్ల రిజర్వేషన్లు పొందే బీసీలు ఉద్యోగాలు పొందే అవకాశం కోల్పోతారని ఈ జీవో బీసీలకు ఉరితాడుగా మారుతుందన్నారు.బిజెపి తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల కూడా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ ఎక్కువ మార్కులు వచ్చిన బీసీలకు ఉద్యోగాలు రాకుండా అతి తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. మొన్న జరిగిన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాలకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు.

## స్థానికులకే రేషన్ షాపు కేటాయించాలి



!జిల్లా కలెక్టర్ జెండగే కు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు

గుండాల, అక్టోబర్ 21(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని తుర్కలశాపురం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ఇన్చార్జి రేషన్ డీలర్లే బియ్యం సరఫరా చేస్తున్నారు.సరైన సమయపాలన పాటించకపోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు,ఇట్టి విషయాన్ని గ్రామస్తులు ప్రజావాణి లో కలెక్టర్ హనుమంతు కె జెండగే ను కలిసి రేషన్ షాపు ను స్థానికంగా ఉండే వారికే మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. మల్లయ్య, మహేందర్, లింగ స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదికలో కొత్త నియామకాలు

**రాపోలు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడుగా..**



మిర్యాలగూడ అక్టోబర్ 21 (నిజం న్యూస్)

హైదరాబాద్, 21 అక్టోబర్ 2024 – తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ క్రమంలో, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గౌ. శ్రీ రాపోలు వెంకటేశ్వర్లును రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా, అలాగే సభ్యత్వాల నమోదు ఇన్చార్జిగా నియమిస్తూ ప్రకటిం చారు.ఈ నియామకం ఇన్నాళ్లకే అందుబాటులోకి వస్తుంది. "మీ నేతృత్వంలో, సభ్యత్వ నమోదు కార్యక్రమం మరింత ఉత్సాహంగా నిర్వహించాలని కోరుతున్నాను. సభ్యత్వం లేని సభ్యుడు ఉండకుండా చూసేందుకు మీరు కృషి చేయాలని ఆశిస్తున్నాను," అని తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ అభినందనలు తెలుపుతూ తెలిపారు.ఈ మేరకు, కొత్త నియామకం లో భాగంగా, రాపోలు వెంకటేశ్వర్లు అధ్యక్షత్వంలో చేనేత ఐక్య వేదిక బలోపేతానికి విశేష కృషి జరగాలని భావిస్తున్నారు.

## వర్ధూరు గ్రామ చెరువుకు గోదావరి జలాలను,పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు



మోటకొండూరు: అక్టోబరు 21(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను బిటీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,వర్ధూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధూరు గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి గోదావరి జలాలను మోటకొండూరు నుండి వర్ధూర్, మాటూరు గ్రామాల చెరువులకు తరలించే విధంగా చూడాలని అని ఇలా చేస్తే మా ఊరు ప్రాంత భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండి రైతులు పండించిన పంటల ఎండిపోకుండా ఉంటాయని కోరారు, అదేవిధంగా గత కొన్ని రోజులుగా హనుమాన్ గుడి పునర్నిర్మాణం, కొరకు గ్రామస్థాయిలో చందాలు నిర్వహిస్తున్నాము, అందులో భాగంగా ప్రభుత్వ నిధుల నుండి గుడి నిర్మాణం కొరకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం,వర్ధూరు నుండి చాకనపల్లికి బిటీ రోడ్డు నిర్మాణం కొరకు ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ గోడ నిర్మాణం కొరకు ఇతర గ్రామ అభివృద్ధి ఆలేరు ఎమ్మెల్యే గారికి వినతి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమ్మాని సుబ్రమణ్యం,ఎంపల్ల బుచ్చిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డి, నారి మల్లయ్య, కర్ర సిద్దులు, కడకంచి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి..కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 21 నిజం చెపుతా%శీ% న్యూస్

ప్రతి సంవత్సరం విధిగా 35 సంవత్సరాలు నిండిన మహిళలందరూ బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. సోమవారం బ్రెస్ట్ క్యాన్సర్ పై మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన 2 కె కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్ అనేది అంటువ్యాధి కాదని దీనిని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే దీనిని గుర్తించడం ద్వారా నివారించుకునే అవకాశం ఉందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది కొందరికే కాదని ఎవరికైనా రావచ్చునని కనుక విధిగా 35 సంవత్సరాల నుండి మహిళ విధిగా ప్రభుత్వ ఆసుపత్రులలో స్క్రీనింగ్ టెస్ట్ , మెమోగ్రామ్ ఉచితంగా చేస్తున్నట్లుతెలిపారు. వైద్యులు శ్రీకాంత్ భట్, సత్యనారాయణ, రమేష్,

సిహెచ్ శివ కుమార్ యశ్వంత్, ఈశ్వరమ్మ, రాకేశ్ చంద్ర, పావని, రూత్, సునీత, భూలక్ష్మి లు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేయించాలి



తుంగతుర్తి అక్టోబర్ 21 నిజం చెపుతాం

పాడి రైతులు పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ. నరేష్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సోమవారం పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ... ఇప్పటివరకు గ్రామంలో 93 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు.గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నా రు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఎన్ రవికుమార్, గోపాలమిత్ర శ్రీనివాస్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 21 నిజం చెపుతా%శీ% న్యూస్

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి వారి త్యాగానికి సేవకు పోలీసులు ప్రతీక అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఈరోజు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ అనంతరం విలేకరులతో మాట్లాడారు. త్యాగానికి సేవకు పోలీసులు ప్రతీక అని అన్నారు. కె ఎస్ వ్యాస్ పరదేశి నాయుడు ఉమేష్ చంద్ర వంటి అధికారుల త్యాగాలు చిరస్మరయమన్నారు. సమాజంలో పోలీస్ వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ రియల్ ఎస్టేట్ పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ పార్టీ అంజయ్య గౌడ్ వెంకటరెడ్డి రసీదు శేఖర్ మండాది గోవర్ధన్

## స్టార్ బ్యాంకేట్ హాల్ ను ప్రారంభించిన సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్

పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డు లో గౌస్ టైం హౌస్ వారు నూతనంగా నిర్మించిన స్టార్ బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సందర్భంగా వారు మాట్లాడుతూ సుర్యాపేట పట్టణం, పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం షాపింగ్ మాల్స్, హొటల్స్, ఫంక్షన్ హాల్స్, బ్యాంకెట్ హాల్స్ నాణ్యతతో నిర్మించి పెద్ద పెద్ద నగరాలకు దీటుగా అంచలంచలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు పెద్ద పెద్ద నగరాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి వీటిని ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మన పట్టణంలోనే ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, చెంచల శ్రీనివాస్ నాయుడు, నాగుల వాసు, బ్యాంకేట్ హాల్ నిర్వాహకులు గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



శాంతిభద్రత రక్షణలో పోలీసు సేవలు, త్యాగాలు గొప్పవి%-% తేజష్ నందలాల్ పవార్ ఐఏఎస్, జిల్లా కలక్టర్.

పోలీసు త్యాగాలు గుర్తించబడినవి%-% సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ.

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 21 నిజం చెపుతా%శీ% న్యూస్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21 పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ తేజష్ నందలాల్ పవార్ ఐఏఎస్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ , జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మా నాయక్ , అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, డీఎస్పీలు, జిల్లా సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పౌరులు, పోలీసు సిబ్బంది పాల్గొని గౌరవ వందనం చేసి పోలీసు అమరవీరులకు నివాళులు ఘటించారు. పోలీస్ పరేడ్ కమాండర్ గా ఆర్ ఐ నరసంహ వ్యవహరించారు, కార్యక్రమానికి ఎఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి వాక్యతగా వ్యవహరించారు. ఈ సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు సిబ్బంది, జవానుల పేర్లను జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు పేర్లను స్మరిస్తూ గుర్తు చేసినారు. పోలీసు కళాబృందం సభ్యులు అమరవీరుల త్యాగాలను విస్మరిస్తూ సాంస్కృతిక గేయాలను పాడినారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి, పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు పెట్టి నివాళులు ఘటించారు.

## అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం



హుజూర్ నగర్ అక్టోబర్ 21 నిజం చెపుతాం

హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య

పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని త్యాగానికి, సేవకు పోలీసులు ప్రతీక అని హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి శాంతి స్తూపం వద్ద అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, పోలీసు ఫ్లాగ్ డే వేడుకలను ఉద్దేశించి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని త్యాగానికి సేవకు ప్రతీక పోలీసులని అన్నారు. ఈ ర్యాలీలో పోలీసులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ అయోడిన్ లోపాల రుగ్మతుల నివారణ దినోత్సవం డాక్టర్ స్రవంతి



పెన్ పహాడ్ అక్టోబర్ 21 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతుల నివారణ దినోత్సవం 2024 జరుపబడినది ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ మన ఆరోగ్య పరిస్థితి మన దేహ జీవక్రియ లపై ఆధారపడి ఉంటుంది జీవక్రియలు సక్రమంగా జరగాలంటే సూక్ష్మ మూలకాలు అవసరం అయోడిన్ ముఖ్యమైన సూక్ష్మ మూలకం మన గొంతు భాగంలో ఉన్న థైరాయిడ్ గ్రంథి అయోడిన్ ఉపయోగించుకొని థైరాక్సిన్ అనే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది ఈ హార్మోన్ వలన జీవకీయలు సక్రమంగా పనిచేయడం వల్ల మన శరీర పెరుగుదల మరియు ఆరోగ్యము కాపాడబడుతుంది అయోడిన్ మూలక ఆధారమైన జీవక్రియలు గర్భస్థ శిశువుకు గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులు లకు మరియు చిన్నపిల్లల పెరుగుదలకు చాలా అవసరం పుట్టిన పిల్లలను అయోడిన్ లోపం వలన వయసు పెరిగే కొలది చురుకుదనము లేకపోవటం పెరుగుదల లేకపోవడం జ్ఞాపకశక్తి తగ్గి చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించలేకపోవటము మందబుద్ధి కనబడుతుంది తద్వారా సామాజిక ఆర్థిక పురోభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది కావున అందరూ వంటలలో తప్పనిసరిగా అయోడైజ్డ్ ఉప్పుని వాడవలెను ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శశిరేఖ హెచ్ ఈవో చంద్రశేఖర రాజు సూపర్వైజర్లు బి సైదులు మరియు జానకమ్మ ఏఎన్ఎంలు వీరమ్మ సైదమ్మ ఇందిర మాధవి సునీత ఆశాలు మొదలగు వారు పాల్గొన్నారు...

## యర్రంశెట్టి అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు మాజీ మంత్రి దామోదర్ రెడ్డి



పెన్ పహాడ్ అక్టోబర్ 21 నిజం చెపుతాం:

మండల పరిధిలో భక్తలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని యర్రంశెట్టి గూడెంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి అంజయ్య పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి,పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏ ఐ సి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శి తూముల భుజంగరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రం శెట్టి అంజయ్య పార్టీ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొనే వారని పెద్దలతో చిన్నలతో అందరితో మమేకమై చాలా ఆప్యాయతతో ఉండేవారని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని వారన్నారు. మాజీ మంత్రి వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి,పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ....

## జిల్లా గ్రంథాలయ సంస్థ కు చైర్మన్ గా ఎన్నికైన వంగవీటి రామారావు కు అభినందనలు




గణపవరం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన కోటయ్య-

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి సత్యం-

కోదాడ,అక్టోబర్ 21(నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థకు చైర్మన్ గా ఎన్నికైన కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగవీటి రామారావు వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కోదాడ మండలం గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన కోటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి సత్యం సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా చిన కోటయ్య సత్యం మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులు వంగవీటి రామారావు ను గుర్తించి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ గా నియమించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అందుకోవాలని గ్రంథాలయాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అయ్యప్పలకు అన్న ప్రసన్నం

పెన్ పహాడ్ అక్టోబర్ 21 నిజం చెపుతాం:



మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామ నివాసి మీసాల లింగయ్య పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసన్న కార్యక్రమం జన్మదిన వేడుకల్లో భాగంగా ఉమ్మడి అన్నారం అయ్యప్ప సన్నిధానం లో ఉన్న అయ్యప్ప స్వాములకు మీసాల లింగయ్య అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు అన్న ప్రసన్న కార్యక్రమము ఏర్పాటు చేసినారు అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని హరిహరపుత్ర అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు మా కుటుంబం పై మాపై ఉండాలని ఆయన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి నమస్కరించినారు వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు లింగయ్య కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వాములు ఆశీర్వదించినారు....

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



దేవాలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదు-

వీహెచ్ పి,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ-

కోదాడ, అక్టోబర్ 21 (నిజం చెపుతాం)

హిందువులు, హిందు దేవాలయాలపై దాడులను సహించేది లేదని పలువురు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసినందుకు నిరసనగా కోదాడ పట్టణంలో బిజెపి నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాజీవ్ చౌక్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. దేవాలయాలపై ఉద్దేశపూర్వకంగా దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఘటనకు సంబంధించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు లాటి ఛార్జ్ చేయడం అమానుషమని లాటి ఛార్జ్ చేసిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులతో పాటు హొటల్లో శిక్షణ పొందుతున్న 150 మంది ఉగ్రవాదులను గుర్తించి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నబోయిన వెంకట్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కారంగుల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు బస్వోజు విజయ్, మండల అధ్యక్షులు రచ్చ సతీష్, ,బండారు వెంకటనారాయణ, అఖిల్, నవీన్, బిజెపి నాయకులు కనగల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, రాధాకృష్ణ, భాగ్యరాజ్, శంకర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రక్షాళన దిశగా ప్రజా పంపిణీ వ్యవస్థ



ఏలూరు అక్టోబర్ 21( నిజం పత్రిక ప్రతినిధి): ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది.దాన్ని పేదలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది.పేదలకు నిత్యం నిత్యవసర వస్తువులు పంపిణీలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది.గత వైకాపా ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపణలు ఉన్నాయి.

### వరుసలో నిల్చోని అవస్థలు

ఇంటింటికి బియ్యం పంపిణీ అంటూ కమీషన్ల కోసం కక్కుర్తి పడి గత ప్రభుత్వం ఎం డి యు వాహనాలను కొనుగోలు చేసింది. కానీ అవి వీధికే పరిమితమయ్యాయి. ఎప్పుడు బియ్యం పంపిణీ చేస్తారో? తెలియని విధంగా ఆ వ్యవస్థను తయారు చేశారు. దీంతో ప్రజలు రోడ్లమీద వరుసలో నుంచుని బియ్యం తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగు రోజులిచ్చి చేతులు దులుపుకునే విధంగా వ్యవస్థ తయారయింది.దీంతో కాదు దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది.ఇందులో భాగంగా రేషన్ దుకాణాలు పెంచడం, కొత్త కార్డుల మంజూరు ప్రక్రియకు శ్రీకారం చుడుతోంది.కొన్ని దుకాణాల్లో ఎక్కువగా ఉన్న కార్డులను కుదించి ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా అడుగులు వేస్తోంది.

### దూరం తగ్గించేందుకు

పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజా పంపిణీ దుకాణాల మధ్య దూరం తగ్గించాలని భావిస్తోంది. ఇందుకుగాను వాటి సంఖ్య పెంచుతోంది. ఆయా దుకాణాల్లో కార్డుల సంఖ్య 800 పైగా ఉంటే వాటిని తగ్గించి మరో దుకాణం ఏర్పాటు చేయనున్నారు.దీంతో కార్పొరేషన్ పరిధిలో 650,పట్టణాల్లో 550, గ్రామాల్లో 400 కార్డులు ఉండే విధంగా విభజన చేయాలని భావిస్తోంది. ఇప్పటికే కొన్ని దుకాణాల్లో 800 కి పైగా కార్డులు ఉన్నాయి. కొంతమంది డీలర్ల వద్ద తక్కువ కార్డులు ఉండటంతో కమిషన్ లో వ్యత్యాసం కనిపిస్తోంది.దీంతో డీలర్లకు సమాన పద్ధతిలో కమిషన్ ఇవ్వాలనే భావనతో ఒక్కొక్క డిపోకు కనీసం 500 కార్డులకు తగ్గకుండా దుకాణాలు ఏర్పాటు చేయడం,వాటి మధ్య దూరం తగ్గించే విధంగా కసరత్తు చేస్తోంది.

### కొత్త కార్డుల మంజూరు

వైకాపా విధానాల వల్ల అనేకమంది లబ్ధిదారులు రేషన్ కార్డులు పొందలేకపోయారు. దీనివల్ల ఎంతోమంది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు సంకల్పించింది. ప్రస్తుతం కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించింది.

## జున్ను పాలు..లేగ దూడలకు మేలు

–చాటపర్రు వెటర్నరీ సర్జన్ లక్ష్మీ రెడ్డి



ఏలూరు అక్టోబర్ 21( నిజం పత్రిక ప్రతినిధి): లేగ దూడల పోషణ పరంగా శ్రద్ధ తీసుకుంటే అవి సకాలంలో మంచి పాడి పశువులుగా తయారవుతాయని ఏలూరు రూరల్ మండలం చాటపర్రు పశు వైద్యాలయం వెటర్నరీ సర్జన్ డాక్టర్ లక్ష్మీ రెడ్డి తెలిపారు. దూడల పోషణకు సంబంధించి ఆమె పశు పోషకులకు పలు సూచనలు చేశారు. చూడి పశువులకు ఏడో నెల నుంచే అదనంగా దాణ ఇవ్వాలని, దూడల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు రెండు, మూడు సార్లు చొప్పున మొదటి మూడు రోజులు జున్నుపాలు తాగించాలన్నారు. దూడ పుట్టిన గంటలోపే జున్ను పాలు తాగించాలని, తాగ లేని దూడలను తల్లి వద్ద నిలబెట్టి సహకరించాలన్నారు. లేదంటే సీసాలో పాలు పోసి పాలపీక అమర్చి తాగించాలి. జున్ను పాలలో శక్తినిచ్చే పదార్థాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా దూడలను వ్యాధుల బారి నుండి రక్షించే ‘ ఆంటీ నాడీస్%–% జున్నుపాలు ద్వారానే లభ్యమవుతుంది. ఈ పాలు తాగని దూడల్లో పారుడు వ్యాధులు, ఎలుక పాములు ఆశిస్తాయి. జున్ను పాలు విరేచనంగా పనిచేయడంతో దూడలకు మలబద్ధకం సమస్యలు ఉండవని లక్ష్మీ రెడ్డి తెలిపారు.

## అధికారులు ప్రధాన కేంద్రం విడిచివెళ్లరాదు



తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఏజిల్లా అధికారులను ఆదేశించిన జేసీ

పార్వతీపురం, అక్టోబర్ 21 (నిజం చెపుతాం ప్రతినిధి) : ఉత్తరాంధ్రలో తుఫాను నేపథ్యంలో ఈ నెల 23 నుండి 26వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం అనంతరం ఈ మేరకు ఆమె ఆదేశాలు జారీచేశారు. అధికారులు ప్రధాన కేంద్రం లోనే అందుబాటులో ఉండాలని, ఎవరికీ ఎటువంటి సెలవులు మంజూరు కాబడవని ఆమె స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అనుమతితో మాత్రమే ప్రధాన కేంద్రం విడిచివెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, నీటి పారుదల, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యం, పంచాయతీ, డ్వామా, వ్యవసాయం –అనుబంధ శాఖలు, పోలీస్ తదితర శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం



– మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐ.పి.ఎస్

పార్వతీపురం అక్టోబరు 21(నిజం చెపుతాం ప్రతినిధి) : పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమర వీరుల కుటుంబాలతో జిల్లా కలక్టర్ ఏ.శ్యాంప్రసాద్,ఐఏఎస్, ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐ.పి.ఎస్., పార్వతీపురం శాసనసభ్యులు బోనేల విజయచంద్ర సోమవారం అమరవీరులు కుటుంబసభ్యులుతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ముద్దాడ గాంధీ గారి సతీమణి మనోరంజని మరియు వారి కుటుంబ సభ్యులు , స్వర్గీయ బి.శ్రీరాములు సతీమణి ప్రమీల మరియు వారి కుటుంబ సభ్యులతో మమేకమై, వారి యోగ క్షేమాలు, పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకొన్నారు.అనంతరం పోలీసు అమర వీరుల కుటుంబాలతో కలసి జిల్లా ఎస్పీ అల్పాహారం చేసి, వారితో కొంత సమయాన్ని గడిపారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు పండ్లు, నగదును జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్,ఐఏఎస్ మరియు పార్వతీపురం శాసనసభ సబ్యులు బోనెల విజయచంద్ర చేతుల మీదుగా జిల్లా ఎస్పీ అందించారు. ఎప్పుడు ఏ అవసరమున్నా పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు తమను సంప్రదించ వచ్చునని తెలిపి, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్న భరోసాను జిల్లా ఎస్పీ కల్పించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్.పి. డా%××%. ఓ.దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎఎస్పీ అంకిత సురాన,ఐపిఎస్, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ ఎస్.వి.అప్పారావు,ఎస్బీ సిఐ జి.డి.బాబు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోండి: కలెక్టర్ కు వినతి



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 21:

తుఫాను ప్రభావతో శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాల్లో సాగు చేసిన పంటలు తీవ్రంగా దెబ్బతినే నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ చైతన్య కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తిలో కలెక్టర్ ను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేమా నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య కలిశారు. జిల్లాలో రైతులు సాగు చేసిన వివిధ పంటలు నష్టాలను రైతుల బాధక బాధలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## పారిశుధ్య నిర్వహణ పై వార్డు లో ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదులు



నిర్లక్ష్యంగా ఉంటే తగిన మూల్యం చెల్లించడం తప్పదు–

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, అక్టోబరు 21(నిజం చెపుతాం ప్రతినిధి) : పారిశుధ్య నిర్వహణ సంబంధించి మున్సిపాలిటీలో గల వార్డుల్లో ప్రజలు మీపై ఫిర్యాదులు చేస్తున్నారని ఎప్పటికైనా మీరు మారకపోతే నేనే మారుతా అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పారిశుధ్య నిర్వహణ కార్మికులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ

కష్టపడి పని చేయండి సహకరిస్తా లేదంటే కఠిన చర్యలు తప్పవు అన్నారు.30వార్డుల్లో మీ పనులుకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయి అని దయచేసి అన్యధా భావించకుండా మీ పనిలో నిజాయితీగా ఉండండి శాశ్వత ,ఔట్సోర్సింగ్ పారిశుధ్య మీ పనితనం బాగోలేదని ఫిర్యాదులు వస్తున్నాయి .పారిశుధ్య కార్మికులు అంటే సేవకులు అని తెలుసుకోండి నిర్లక్ష్యంగా ఉంటే తగిన మూల్యం చెల్లించడం తప్పదు నేను చెప్తుంది ఎవరైనా పెడచెవిన పెడితే వారికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుంది.శ్రద్ధగా పని చేయండి మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురండి అలాగే తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మీపై ఉందిన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సంగం డెయిరీ నూతనంగా మూడు పాలశీతలికరణ బల్క్ మిల్క్ కూలర్ కేంద్రాల ప్రారంభం





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)21– అక్టోబర్

స%శీ%గం వ్యాపార కార్యకలాపాలు తెలంగాణ రాష్ట్రానికి విస్తరించే లక్ష్యంతో నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామం నందు లక్షన్నర లీటర్ల కెపాసిటీతో అత్యాధునికమైన యంత్రసామగ్రితో కూడిన సంగం డెయిరీ ని ఏర్పాటు చేసారు.ఈ డెయిరీ ప్లాంట్ కు అనుబంధంగా తెలంగాణలోని కోదాడ, నేరేడుచర్ల, నిడమానూరు లలో సంగం డెయిరీ నూతనంగా మూడు పాలశీతలికరణ బల్క్ మిల్క్ కూలర్ కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. జి.ఎం. కొల్లి వెంకటేశ్వర ప్రసాద్ , ఉన్నతాధికారులు ఆదినారాయణ, నాగభూషణ రావు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సంగం డెయిరీ మిర్యాలగూడ ప్లాంట్ కు అనుబంధంగా మరో మూడు చిల్లింగ్ సెంటర్లను త్వరలో ఏర్పాటు చేయబోవుతున్నాము అని, భవిష్యత్తులో మూడు లక్షల లీటర్ల కెపాసిటీ కి విస్తరించు విధ%శీ%గా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకొనటమైనదని సంగం డైరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలియచేసారు.సంగం డెయిరీ అంటే పాడిరైతుల డెయిరీ అని చుట్టుపక్కల రైతులందరూ నాణ్యమైన పాలను పంపించి నాణ్యమైన ధరను పొందగలరని ప్రాంభోత్సవం లో పాల్గొన్న జి.ఎం.కొల్లి వెంకటేశ్వర ప్రసాద్ ఉన్నతాధికారులు కోరారు.

## పోలీసు దేశానికి వెన్నుముక్కలాంటివారు: అనంత ఎస్పీ

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 21

దేశానికి పోలీసులు వెన్నెముక లాంటి వారిని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడడం కోసం పోలీసులు త్యాగం చేస్తున్నారని వెల్లడించారు. ప్రజలు ప్రశాంతత ఉన్నారంటే అందుకు ప్రధాన కారణం పోలీసులే అన్నారు.

## శ్రీశ్రీరేణుకామాత విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో పాల్గొన్న,అంబటి





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)21– అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుకా మాత పోతురాజు స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం సోమవారం జరిగింది. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ యానాదిరావు, మాజీ సర్పంచ్ పిచ్చి రెడ్డి, అక్కి రెడ్డి, మోహన్ రావు, భక్తులు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## గౌతమ్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: అంబటి





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21– అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కృష్ణ ,గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఓటర్ల అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో వైయస్సార్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ%శీ% సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి పట్టభద్రులు అందరూ కూడా తమ తమ ఓటును నమోదు చేసుకొని వచ్చేనెల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో 2021 సంవత్సరానికి ముందు పట్టభద్రులు అయిన వాళ్ళు అందరూ కూడా తమ తమ ఓటు హక్కును నమోదు చేసుకుని తద్వారా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండలం ఎంపీపీ పద్మ లీల , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఎన్ రూత్ రాణి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరావు , చేబ్రోలు ఎంపీపీ సాహితీ కిరణ్ , ప్రముఖ న్యాయవాది బొనిగల రాజారావు , నాగరాజు , ప్రముఖ వైద్యనిపుణులు శివరామిరెడ్డి , నాజర్ , సైపుల్ల , కామినేని శ్రీనివాస్ , మామిళ్ళపల్లి మాజీ సర్పంచ్ పిచ్చి రెడ్డి , సర్పంచ్ యానాది రావు , ఆరెమండి సర్పంచ్ అప్పయ్య , వట్టి ప్రోలు రంగా రావు ,అంబటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పోరాడిన అంబేద్కర్ వారసుడు కొర్రపాటి.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21– అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు దళిత రత్న కొర్రపాటి చెన్నకేశవులు గారి 8 వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని లూథర్గిరి కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి టిడిపి నేతలు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిడిపి పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల కోసం చెన్నకేశవులు పోరాటాలు మరువలేనివని జిల్లాలో ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిది అని తెలిపారు.మండల సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు మాట్లాడుతూ దళితులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలే కాక అగ్రవర్ణాలలోని పేదల కోసం కూడా చెన్నకేశవులు కృషి చేశారని అంబేద్కర్ వారసునిగా కొనియాడదగిన గొప్ప నాయకుడని అన్నారు.కార్యక్రమంలో మండల టిడిపి యువత ఉపాధ్యక్షులు బెజ్జం గోపాలకృష్ణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి లింగంగుంట రామకృష్ణ,టిడిపి నాయకులు కొర్రపాటి సురేష్, లూథర్ గిరి తెలుగుదేశం పార్టీ నాయకులు కోలాటపు మాణిక్యరావు, బంగారు రాధ,లింగంగుంట అశోక్,దొడ్డా అజయ్,అనుమర్లపూడి రాజు,కర్రా ప్రదీప్,పోలంపల్లి రాజేంద్ర,అమిరె వందనం,వీర్నపు నాగేశ్వరరావు, నూతన్ తదితరులు పాల్గొని ఘన నివాళు లర్పించారు.

# లక్ష్మీపురం కాలనీలో గ్రామ ప్రజల గోడు..!



**-పారిశుద్ధ్య, తాగునీటి సమస్యలతో కన్నీటి పర్యంతం**

**-శుద్ధ జలం, తాగునీటి సరఫరా లేక గ్రామస్తుల ఇక్కట్లు**

ఏలూరు అక్టోబర్ 21( నిజం పత్రిక ప్రతినిధి): ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం భీమడోలు మండలం లక్ష్మీపురం గ్రామ ప్రజలకు ఏళ్ల తరబడి కనీస మౌలిక వసతులు కల్పించడం లేదనే ఆరోపణలు గెలుపడ్డాయి. గ్రామ ప్రజల నుండి ఏటా గ్రామపంచాయతీ సిబ్బంది పన్నులు వసూలు చేస్తున్న, ప్రణాళిక బద్ధంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన మండల యంత్రాంగం దృష్టి సారించకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి, శివారు గ్రామాల ప్రజల సమస్యలను గత ఐదేళ్లుగా పట్టించుకోకుండా విస్మరించారని, ఇందుకు నిదర్శనమే తమ గ్రామమని, లక్ష్మీపురం గ్రామ ప్రజల నుండి ఆరోపణలు వ్యక్తమైతున్నాయి. గ్రామంలోని మౌలిక సదుపాయాలైన, తాగునీరు,పారిశుధ్యం, పి సి రహదారులు లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మంచినీటి చెరువులో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ గ్రామంలో నెలకొన్న సమస్యలు తీరుతాయని ఆశించిన గ్రామ ప్రజలకు నిరాశ ఎదురవుతోంది అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గతంలో గ్రామ సచివాలయం ఇంచార్జ్ కార్యదర్శిగా నిర్లక్ష్యపు విధుల నిర్వహణతో రాము గ్రామంలో అపరిశుభ్ర వాతావరణంలో రోగాల బారిన పడి పాలవుతున్నామని లక్ష్మీపురం కాలనీవాసులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

కాలనీలో తాగునీరు.. పారిశుద్ధ్య సమస్యలు

గ్రామంలోని 90 శాతం మేర వీధులలో, సీసీ కాలువలు, రహదారులు లేవు. మురుగు నీరు బయటకు పోయే మార్గం లేక రహదారులపై ప్రవహించి, ఖాళీ స్థలాల్లో చేరుతున్నాయి. ఖాళీ స్థలాల్లో నీరు నిలువ ఉండి, దోమలు, దుర్వాసనతో ఏళ్ల తరబడి స్థానికులు సాహసం చేస్తున్నారు. గ్రామంలో నిర్మించ తలపెట్టిన సచివాలయ భవనం, అంగన్వాడీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇంటింటా చెత్త సేకరించాల్సిన రెండు రిక్షాలు,ఆటో, గత ఆరు నెలలుగా రిపేర్లకు గురైన మరమ్మతులకు నోచుకోలేదు. గ్రామంలో పారిశుధ్యం క్లీనించి వాతావరణం నెలకొన్న పట్టించుకునే నాధుడు లేడని ప్రజలు వాపోతున్నారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గత ఆరు నెలలుగా లక్ష్మీపురం పంచాయతీకి డి డి వో గా విధులు నిర్వహించిన గుండుగొలను సచివాలయం అధికారికి విన్నవించిన ఏనాడు లక్ష్మీపురం గ్రామం వైపు చూసిన జాడలేదని, గ్రామానికి చెందిన మహిళలు, సేనపతి గుణ గుణవతి, సుంకర ప్రభావతి తమ గోడు వెల్లబోసుకున్నారు. గ్రామంలో ఆరు నెలలుగా ఇంటింటా చెత్త సేకరణ రిక్షాలు, ఆటో మూలన పడిన, పారిశుద్ధ్య నిర్వహణకు డి డి ఓ బాధ్యతలు నిర్వహించిన కార్యదర్శి పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించారని, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ డివిజన్ స్థాయి అధికారుల చర్యలు లేకపోవడంతో గ్రామంలో సమస్యలతో సతమతమయ్యే తమకు, తమ సమస్యలతో సతమతమయ్యే తమకు తక్షణ పరిష్కారం చూపి, గ్రామంలో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలని గ్రామ వాసులు కోరుతున్నారు.

## ఎల్లవరం గ్రామంలో పిడుగు పడి మరణించిన పశువులకు పంచనామా



నష్టపోయిన రైతును ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి, , అక్టోబర్ 21: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ ఎల్లవరం గ్రామంలో ఆదివారం సాయంకాలం పిడుగు పడి ఎల్లవరం గ్రామానికి చెందిన రైతు గెమ్మెలి పండన్నకు చెందిన ఆరు పశువులు, రెండు మేకలు మరణించిన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే సోమవారం మృతి చెందిన పశువులకు మేకలకు పశు సంవర్ధక శాఖ వైద్యులు యు.రాజశేఖర్ పర్యవేక్షణలో రైతు పండన్న,సూపర్ సర్పంచ్ వనపల రాజేష్ గ్రామస్తుల సమక్షంలో పంచనామా ( పోస్టుమార్టం) నిర్వహించటం జరిగింది.అనంతరం గ్రామస్తులు పశువుల కళేబారాలను భూమిలో పాతి పెట్టడం జరిగింది. పశువులు మేకలను కోల్పోయి జీవనాధారాన్ని కోల్పోయిన రైతు పండన్నకు ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా సూపర్ సర్పంచ్ రాజేష్, కూటమి నాయకులు రఘు వంశీ,తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పశువులకు పంచనామా చేసిన వారిలో వెటర్నరీలు అర్జున్, సన్యాసిరావు, బాలయ్య, వాసుదేవ్, హరికృష్ణ, చైతన్య గాంధీ ఉన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కే రఘునాథ్, వైసిపి నాయకులు పి. గంగరాజు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాలెడ్జ్, స్కిల్స్‌ను పెంపొందించాలి.



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి) 21 అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు విద్యార్థుల్లో నాలెడ్జ్‌తో పాటు స్కిల్స్‌ను పెంపొందించాలని చండీఘర్‌లోని ఎన్ఐటీటీటీఆర్ ( నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్) ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఎమర్జింగ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మైత్రేయీ దత్త అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, డీన్%-%ఏఏఏ, డీన్%-%పీసీఎఫ్, డీన్%-%ఐక్యూఏసీ డిపార్ట్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో “ అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబీఈ) అండ్ అక్రిడిటేషన్” అనే అంశంపై 5 రోజుల పాటు నిర్వహించనున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సోమవారం వైస్ చాన్స్‌లర్ ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చండీఘర్‌లోని ఎన్ఐటీటీటీఆర్ %-% ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఎమర్జింగ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మైత్రేయీ దత్త మాట్లాడుతూ ఓబీఈ విధానం ద్వారా విద్యార్థులు సాధించదగ్గ నైపుణ్యాలు, గమ్యాలు ప్రధానంగా పరిగణించబడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల సాంకేతిక, సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, వాటిని ఉపయోగించి వారు భవిష్యత్తులో ఎలా నిలదొక్కుకుంటారనే అంశాలను బట్టి వారి విద్యా ప్రయాణం ఉంటుందనేదే ఈ విధానంలోని ప్రత్యేకతని తెలియజేసారు. ఈ విధానంలో విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టు ఫలితాలు ముందే నిర్దేశించబడతాయన్నారు. వాటి ఆధారంగా విద్యా కార్యక్రమాలు, బోధన పద్ధతులు రూపకల్పన చేస్తామన్నారు. విద్యార్థులు సబ్జెక్టులను మాత్రమే నేర్చుకోకుండా వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించడానికి ఓబీఈ తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల ఆలోచనా పద్ధతులు, పరిష్కార నైపుణ్యాలను పొందేందుకు ఇది సహాయపడుతుందని తెలియజేసారు. అంతేకాకుండా మార్కెట్ అవసరాలకనుగుణంగా విద్యా విధానం ఉండేలా విద్యార్థులను సిద్ధం చేస్తుందన్నారు. నైపుణ్యాలను ప్రాధాన్యతగా తీసుకోవడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని వెల్లడించారు. అనంతరం అధ్యాపకుల సందేహాలను ముఖ్య అతిథి నివృత్తి పరిచారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం ఆలూరు-తాళ్లపాలెం వెళ్లే ప్రధాన రహదారిలో కరెంటు స్తంభాలు విరిగిపోయి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు చెట్లపై పడి ప్రమాద భరితంగా మారాయి. రోజు రెండు గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. గాలులకు విద్యుత్ తీగలు తెగి ప్రాణ సంకటంగా మారతాయని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారిలో ప్రయాణం నిత్య నరకంగా మారిందని బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సచివాలయ సిబ్బందితోపాటు మండల విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ప్రాణాలు పోతే గాని స్పందించరా!.. అని బహిరంగంగా మహిళలు విద్యుత్ శాఖ అధికారులను దుమ్మెత్తి పోస్తున్నారు. సంబంధిత అధికారులు సమస్యను త్వరగా పరిష్కరించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో ఆలూరు గ్రామంలో విద్యుత్ ఘాతకానికి చనిపోయిన ఘటనలు ఉన్నాయి.

## ’పల్లె పండుగ” వారోత్సవాలలో భాగంగా పెదపూడి మండలంలో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 21:అక్టోబర్ 14 నుండి 20 వరకు జరిగే “పల్లె పండుగ” వారోత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలానికి సంబంధించి 3.49 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు సోమవారం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి సోమవారం శంకుస్థాపనలు చేశారు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పైన, వేంద్ర, సంపర, శహాపురం, కైకవోలు, పెదపూడి, కరకుదురులలో సీసీ రోడ్లు అభివృద్ధి పనులను ఆయన కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఎన్డిఏ నాయకులు, పెదపూడి మండల ఎన్డిఏ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నల్లమిల్లి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 21:కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెదపూడి పిఏసిఎస్ లో “రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు, ఖరీఫ్ సీజన్ 2024-25” ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో పిఏసిఎస్ ల ద్వారా రైతులకు ఖరీఫ్ పంట విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి, సకాలంలో డబ్బులు రైతులకు జమ చేసే విధంగా కృషి చేయనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డిఏ కూటమి నాయకులు, పెదపూడి మండల ఎన్డిఏ కూటమి నాయకులు పుట్టా గంగాధర చౌదరి, సానా శ్రీనివాస్, సింగినీడి నాగతిరు పతిరావు(దత్తుడు), జుత్తుక కృష్ణా, రావాడ నాగు తదితర నేతలు, పలువురు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ హత్య కేసులో మాజీమంత్రి తనయుడు అరెస్ట్

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 21:అమలాపురం జిల్లా, అయినవిల్లి మండలానికి చెందిన వాలంటీర్

దుర్గాప్రసాద్ హత్య కేసులో మాజీమంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ ను పోలీసులుఅరెస్ట్ చేసారు. కోనసీమలో సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించి పోలీసులు, స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. హతుడు దుర్గాప్రసాద్ అలియాస్ జనప అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో వాలంటీర్ గా పని చేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు. దుర్గాప్రసాద్ మాజీమంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ అనుచరుడుగా ఉండేవాడు. అలాగే ఉప్పలగుప్తం మండలం సింగిరాయపాలెం గ్రామానికి చెందిన వడ్డి ధర్మేష్ అనే యువకుడు వీరితో కలిసుండేవాడు. 2022 జూన్ 6వ తేదీ రాత్రి దుర్గాప్రసాద్ తొత్తరమూడి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులతో కలసి కోటిపల్లి రేవు వద్ద పార్టీ చేసుకుంటుండగా సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో అతనికి ఫోన్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి బుల్లెట్ బండి మీద వచ్చి అతన్ని తీసుకొని వెళ్ళాడు. ఆ తర్వాత దుర్గాప్రసాద్ ఆచూకీ తెలియకుండా పోయింది . దాంతో అతని కుటుంబ సభ్యులు అయినవిల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జూన్ 10న కోటిపల్లి గోదావరిలో దుర్గాప్రసాద్ మృతదేహం దొరికింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించగా అతను మెడ ఎముక విరిగడం వల్ల చనిపోయినట్టు డాక్టర్ లు నిర్ధారించారు. దాంతో పోలీసులు దీనిని హత్య కేసుగా నమోదు చేసి, దర్యాప్తు ప్రారంబించారు. దుర్గాప్రసాద్ మిత్రుడు ధర్మేష్ ఫోన్ లొకేషన్ హత్య జరిగిన ప్రాతంలో చూపించడంతోపోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. మాజీమంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ దుర్గాప్రసాద్ ను హత్య చేయాలని చెప్పాడని, తాను జూన్ 6వ తేదీ రాత్రి దుర్గాప్రసాద్ కి ఫోన్ చేసి బుల్లెట్ బండి మీద తీసుకెళ్ళి నలుగురు యువకులకు అప్పగించగా వారు అతన్ని హత్య చేసారని దర్మేష్ పోలీసులకు తెలిపాడు. పోలీసులు శ్రీకాంత్ ను మధురైలో అరెస్ట్ చేసారు. కొత్తపేట డిఎస్పి గోవిందరావు విచారణాధికారిగా, పి.గన్నవరం సిఐ ప్రశాంత్ ఆయనకు సహకారిగా ఈ కేసును ఛేదించారు.

- - - శ్రీకాంత్ నిర్దోషి గా బయటకు వస్తాడు

ఈ కేసులో తన కుమారుడు శ్రీకాంత్ నిర్దోషి గా బయటకు వస్తాడని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఈ కేసు తనపై స్థానిక మంత్రి వాసంశెట్టి సుభాష్ కుట్ర తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు చేర్చిన సమయంలో జరిగిన అల్లర్లు, తన గృహాన్ని తగలబెట్టిన కేసుల్లో సుభాష్ ఎబి1 గా ఉన్నాడని, సుభాష్ ఆ అల్లర్లకు ప్రధానకారణం అని అప్పటి డిజిపి రవీంద్రనాథ్ రెడ్డి ప్రకటించారని విశ్వరూప్ తెలిపారు. కోనసీమలో సీనియర్ నాయకుడైన తనమీది, తన కుటుంబం మీద బురద జల్లాలనే దురుద్దేశ్యంతో మంత్రి సుభాష్ ఈ కుట్రకు తెరలేపారని ఆయన అన్నారు. హత్యజరిగిన రెండున్నర ఏళ్ళ తర్వాత ఒక వ్యక్తి నేర అంగీకారం స్టేట్ మెంటు ఆధారంగా మంత్రి సుభాష్ ఒత్తిడితో, ప్రోద్భలంతో తన కుమారుడిని ఈ కేసులో ఇరికించారని ఆయన అన్నారు. హత్యకు గురైన జనిపల్లి దుర్గా ప్రసాద్ శ్రీకాంత్ కు ముఖ్య అనుచరుడని, దుర్గా ప్రసాద్ కు కుమారుడు పుట్టినప్పుడు, ఆ బాలుడికి శ్రీకాంత్ పేరు పెట్టాడని తెలిపారు. శ్రీకాంత్ తన అనుచరుడిని ఎందుకు చంపుతాడని ఆయన అన్నారు. తన కుమారుడు ఫలణి సుబ్రహ్మణ్యస్వామి దర్శనానికి వెళ్ళాడని, ఈ కేసు విషయం తెలిసిన తర్వాత అతన్ని న్యాయస్థానంలో హాజరు పరచాలని అనుకున్నామని, ఇంతలోనే పోలీసు లు అరెస్ట్ చేశారని ఆయన తెలిపారు.

## 37 లక్షల నగదును చోరీ చేసిన పని మనిష

డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి నాలుగు నెలలుగా విడతల వారీగా దొంగతనం

నిజం న్యూస్ (మంగళగిరి)21- అక్టోబర్

గుంటూరు జిల్లా, మంగళగిరి,పనిమనిషి చేతివాటాన్ని పట్టించిన డైమండ్ నల్లపూసల గొలుసుకేసును చేదించిన మంగళగిరి రూరల్ పోలీసులుడాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి, పని చూపించిన యజమాని ఇంటికే కన్నం వేసిన ఘటన మంగళగిరిలో వెలుగు చూసింది మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు బైపాస్ పక్కన గల మిడ్ వ్యాలీ సిటీలో ఓ డాక్టర్ ఇంట్లో చెంగపు వెంకటరమణ అనే మహిళ పనిమనిషిగా చేరి సుమారు 37 లక్షల రూపాయల నగదు, ఒక డైమండ్ నల్లపూసల గొలుసును చోరీ చేసింది కాగా ఈ ఏడాది జులై నెల నుండి దశల వారీగా కొద్ది మొత్తంలో నగదు దొంగిలిస్తున్న పనిమనిషి చేతివాటానికి డైమండ్ నల్లపూసల గొలుసు చెక్ పెట్టింది

సదరు చోరీ ఫిర్యాదుపై మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. నిందితులు దొంగిలించిన నగదును, చోరీ నగదుతో కొనుగోలు చేసిన వస్తువులను రికవరీ చేసి మీడియాకు ప్రదర్శించారు ఈ సందర్భంగా డిఎస్పి మురళీకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చోరీ ఘటనకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు ఈ సమావేశంలో మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## బాల్య వివాహాల కారణంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించడంలో ఆటంకం ఏర్పడుతుంది

### - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల మూలంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించలేక పోతున్నరన్నారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం కారణంగా శరీరక వృద్ధి కోల్పోతారని, ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. కాబట్టి బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.అమ్మాయిలు సైతం బాల్య వివాహాలను వ్యతిరేకించాలని,ఎవరైనా అమ్మాయికి 18 ఏళ్ళు నిండకుండా వివాహం చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి తెస్తే 1098 హెల్ప్ లైన్ కు కాల్ చేయాలన్నారు. అక్టోబర్ చివరి వారం చైల్డ్ మ్యారేజ్ ప్రివేన్షన్ వీక్ గా పరిగనించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, డీసీపీఓ రాంబాబు,సంక్షేమ శాఖ సిబ్బంది భాస్కర్,కళాశాల సిబ్బంది, విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించాలి

### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు జడల అంజయ్య..



మాడ్గుల అక్టోబర్ 21 (నిజం చెపుతాం): ఆమనగల్ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ గా అవకాశం కల్పించాలని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జడల అంజయ్య ఒక ప్రకటనలో కోరారు.గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి మండల స్థాయిలో పనిచేసుకుంటు పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు మండల స్థాయిలో తమ వంతు సహాయ సహకారాలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు.మండల స్థాయిలోని ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలను కలుపుకుంటు ఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు.కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో అన్యాయం జరగకుండ మండల స్థాయి నాయకులు చొరవ చూపి అధిష్టానం పెద్దలతో మాట్లాడి మార్కెట్ కమిటీలో డైరెక్టర్ గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన అవురుపల్లి గ్రామస్తులు



మాడ్గుల అక్టోబర్ 21 (నిజం చెపుతాం)బీ మాడ్గుల మండలంలోని అవురుపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఆదివారం మాజీ సర్పంచ్ అలివేలు హరి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి హైదరాబాదులోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో శిలాఫలకానికే పరిమితమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు,అవురుపల్లి నుండి సింగంపల్లి వరకు మట్టి రోడ్డు, గ్రామంలోని ఎస్సీ వాడలో డ్రైనేజీ నిర్మాణం,పాఠశాల ప్రహరీ గోడ ఎత్తు పెంచడం, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంనికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొనగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు కేటాయిస్తానని తెలపడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలగోని వెంకటయ్య గౌడ్,మల్ రెడ్డి రవి కిషోర్ రెడ్డి, గౌని వెంకటయ్య గౌడ్,రంగారావు, ఇటికాల నర్సిరెడ్డి,అలవాల వెంకటయ్య గౌడ్, బాలగోని కృష్ణయ్య, ధోనాదుల రాజేశ్వర్, కిన్నెర వెంకటయ్య,మేడం మహేష్, నోముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తా అని మోసం చేసిన నరసింహారాజు ను అరెస్టు చేసిన బోరబండ పోలీస్



జూబ్లీహిల్స్ అక్టోబర్ 21 నిజం చెపుతాం ప్రతినిధి బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని నరసింహ అనే వ్యక్తి బాధితుల నుంచి సుమారు దాదాపు 2.50.కోట్లు వసూలు చేసి అజ్ఞాతంలోకి వెళ్లిన నరసింహను ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నా బోరబండ పోలీసులు ఈ విషయం తెలుసుకున్న బాధితులు బోరబండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు దీని వెనకాల ఇంకా కొంతమంది ఉన్నట్లు సమాచారం.

## ఆపదలో ఆదుకుంటున్న ఉప్పల ట్రస్ట్



మాడ్గుల అక్టోబర్21(నిజం చెపుతాం మాడ్గుల మండలంలోని పకీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని మేకల బాలు తండాకు చెందిన రామాత్ శంకర్ మృతిచెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ నుంచి వారికుటుంబానికి 3000రూపాయలు పంపించగా మాజీ ఎంపిటిసి కురుమిద్ద సునీత ముత్యాలు,రామావత్ రవి,నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉడతల యాదయ్య గౌడ్,డేరంగుల కృష్ణయ్య, వశ్య నాయక్,ఆర్ సంతోష్ నాయక్,ఆర్ సురేష్, రాందాస్ నాయక్,కళ్యాణ్, రాంజీ నాయక్,భాష నాయక్, జైపాల్ నాయక్, నందు, శంకర్,రవి,చందు,భక్య, జటావత్ చందు నాయక్ తో పాటు ఇతర నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాంశాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం,జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి,పోలీసు అమరుల త్యాగాన్నిస్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ,సోమవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వందనం స్వీకరించి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కలిసి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించి, కలెక్టర్,ఎస్పీ కలిసి అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని,అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు.అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు.1959 అక్టోబర్ 21వ తేదీన సిఆర్పిఎఫ్ ఎస్సై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు.అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో



పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ,రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికి జోహారులు . అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ మాట్లాడుతూ... మనం ఈ యొక్క సొసైటీలో శాంతియుతంగా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దానికి కారకులైనటువంటి బోర్డర్స్ లో పనిచేస్తున్నటువంటి సైనికులు గాని,సొసైటీలో 24 గంటల పనిచేస్తున్నటువంటి పోలీసు వారే కారణం. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ,రాందాస్ తేజావత్, సాయుధ దళ అదనపు ఎస్పి, వీరారెడ్డి,వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు,డిసిఆర్బి డిఎస్పి, వనపర్తి సిఐ,నాగభూషణ్ రావు, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్,మరియు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది,జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది,ఉన్నారు.

# ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు,అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశాలు జారి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు,అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి,వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.తహసీల్దార్ స్థాయిలో ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్థులను సైతం వేగంగా పరిష్కారం చేయాలన్నారు.ఈ



సందర్భంగా కలెక్టర్ బాల్య వివాహాలను అరికట్టడంలో భాగంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను



ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన శంకుస్థాపనలో ఎమ్మెల్సీ "ప్రొఫెసర్ కోదండరాం

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో శంకుస్థాపన

షాద్ నగర్ నిజం చెపుతం అక్టోబర్, 2సమాజంలో మార్పుకు విద్య తోడ్పాటు అందిస్తుందని, సామాజిక గౌరవం లభిస్తుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన అత్యాధునిక భవనానికి దాతల సహకారంతో సుమారు రూ. 10 కోట్ల అంచనాలతో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం అదేవిధంగా స్థానిక మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, భీశ్వ కిష్టయ్య, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, పట్టణ పుర




ప్రముఖులు నాగిళ్ల గోపాల్ గుప్తా, యాదవ చారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేష్, టిఆర్ఎస్ నేతలు యుగంధర్, చెట్ల నర్సింలు, శేఖర్ వ్యాపారస్తులు పొలబట్ల పాండురంగయ్య, దండు వాసు, నా

## ఏఆర్ ఫౌడేషన్ అధినేత జన్మదినం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు




శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఫౌండేషన్ అధినేత రేవంత్ రాజ్ 25 వ జన్మదినం సందర్భంగా ఈరోజు ఫౌండేషన్ అధ్వర్యంలో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చెయ్యటం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ మరియు స్మార్ట్ విసియన్ అయ్ హాస్పిటల్ వారి భాగస్వామ్యంతో ఉచిత మెగాహెల్త్ క్యాంప్ లో కంటి పరీక్షలు రక్తదానం కార్డియాలజిస్ట్ జనరల్ చేకప్ లు ఏర్పాటు చేశారు అదే విధంగా ఏఆర్ ఫౌడేషన్ ఏర్పాటు చేసి నేటితో ఏడు సంవత్సరాలు అవుతుందని ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు తన జన్మదినం పురస్కరించుకుని సాంస్కృతిక నృత్యం లో అలరించిన చిన్నారులను సత్కరించి బహుమానాలు అందించిన ఏఆర్ ఫౌండేషన్ అదినేత రేవంత్ రాజ్.ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ మెంబర్ సీ యాదగిరి గౌడ్. హెూప్ ఫౌండేషన్ అధినేత కొండా విజయ్ . అనిల్ .రాజు శెట్టి మరియు ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు కరణ్ రాజ్ కళ్యాణ్ సాయిగౌడ్ సూర్య. చింటూ వికాస్ గౌడ్ హనుమంతు రామ్ తదితరులు పాల్గొన్నారు.

## జోన్ వ్యాప్తంగా చైన్మన్ల బదిలీలు....




శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 ( నిజం చెపుతాం ) : - ఏండ్ల తరబడి ఒకే సర్కిల్లో పాతుకుపోయిన పట్టణ ప్రణాళికా విభాగం చైన్మన్లకు స్థాన చలనం కలిగింది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు ఉపక్రమించిన శేరిలింగంపల్లి జోనల్ అధికారులు ఆ మేరకు క్షేత్రస్థాయిలో దిద్దుబాటు చర్యలను ప్రారంభించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సర్కిళ్లలో పట్టణ ప్రణాళికా విభాగంలో పని చేస్తున్న చైన్మన్లను బదిలీ చేస్తూ జోనల్ అధికారులు సోమవారం ఆదేశాలు చేసారు . ఆయా సర్కిళ్ల డీసీల నుంచి వచ్చిన చైన్మన్ల పనితీరు నివేదికల ఆధారంగా ఈ బదిలీలను చేసారు. ఇందులో శేరిలింగంపల్లి సర్కిల్లో పని చేస్తున్న చైన్మన్లలో లక్ష్మీనారాయణను యూసుఫ్గూడ సర్కిల్కు , జావీద్ను చందానగర్ సర్కిల్కు బదిలీ చేసారు. చందానగర్ సర్కిల్లో పని చేస్తున్న ఐలయ్యను శేరిలింగంపల్లి సర్కిల్ కి కుమారస్వామిలను పటాన్ చెరు సర్కిల్కు బదిలీ చేసారు. కాగా పటాన్ చెరు సర్కిల్లో పని చేస్తున్న మల్లేష్ను శేరిలింగంపల్లి సర్కిల్కు , రాజేందర్ను చందానగర్ సర్కిల్కు బదిలీ చేసారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్కుమార్( గడ్డం శ్రీను)ను పటాన్ చెరు సర్కిల్కు బదిలీ చేసారు. వీరందరినీ తక్షణమే రిలీవ్ చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి తన ఆదేశాలలో పేర్కొన్నారు. జోన్ వ్యాప్తంగా నాక్ ఇంజనీర్లను సైతం బదిలీ చేసినట్లు జోనల్ కమీషనర్ తెలిపారు...కాగా సోమవారం సాయంత్రం కొందరు చైన్మన్లు తమకే కేటాయించిన కొత్త సర్కిళ్లలో రిపోర్ట్ చేసారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్ళిన కమిటీ సభ్యురాలు గోకమళ్ళ సైదమ్మ



మాడ్గుల అక్టోబర్ 21 (నిజం చెపుతాం): అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర మహాసభలు ఈనెల 21 22 23 లో భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే మహాసభలకు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యురాలు మండలంలోని అప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోకమల్ల సైదమ్మ తరలి వెళ్లినట్టు ఆమె ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్రంలో,దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపి మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారికి కఠిన శిక్షలు పడే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# సమ్మేటివ్ 1పరీక్షలకు అందరూ విద్యార్థులు హాజరుకావాలిజిల్లా ఆకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 21(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలం లోని పలు పాఠశాలలను జిల్లా ఆకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ సందర్శించడం జరిగింది. మండలం లోని ఝూల్లి హైస్కూల్, ఝూల్లి ప్రాధమిక పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాల అమీనాబాద్ ,కె.జి.బి.వి.పాఠశాల మరియు ఎం.ఆర్.సి.కేంద్రం ను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో ఉపాధ్యాయుల డైరీ లు,విద్యార్థుల హాజరు రెజిస్టర్స్ ఎఫ్.ఎల్.ఎన్. ప్రోగ్రాంలకు సంబంధించిన రికార్డ్స్,బేస్ లైన్,లిప్ పరీక్షలకు సంబంధించిన రిపోర్ట్స్ ను పరిశీలించారు. అలాగే ఈరోజు నుండి జరుగుతున్న సమ్మేటివ్ 1 పరీక్షల్లో విద్యార్థుల హాజరును పరిశీలించారు. అలాగే ఆయా పాఠశాలలలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం ను వడ్డించాలని తెలిపారు. డిసెంబర్ లో నిర్వహించబోయే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్య ను అందించాలని తెలిపారు. వీరగదా4.ఓ.ని అన్ని పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ను నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్నియు విధిగా ఎఫ్.ఏ 1,2 మరియు ఎస్.ఏ 1 మార్కుల వివరాలు ను ఆన్లైన్ నమోదు చేయాలని తెలిపారు. అందరూ విద్యార్థులు సమ్మేటివ్ 1 పరీక్షలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు.ప్రతి పాఠశాలలో ఉన్న సందేహాల బాక్స్ కు తాళం వేసి ఉంచాలని.అట్టి బాక్స్ ను జిల్లా అధికారులు మాత్రమే ఓపెన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పాఠశాలల్లో ఉన్న అన్ని రెజిస్టర్స్ ను అప్డేట్ చేయాలని తెలుపుతూ హైస్కూల్ లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులు 10/10 జి. పి.ఏ వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ రోజు ఎం.ఆర్.సి కేంద్రం ను సందర్శించి డ్రాప్ బాక్స్ విద్యార్థులు వివరాలను ఆన్లైన్లో త్వరగా నమోదు చేయాలని,అన్ని పరీక్షల మార్కుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో ఉపాధ్యాయుల చే నమోదు చేయించాలని తెలిపారు. సి.సీ.ఈ .మార్కుల ఎంట్రీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయుల చే ఆన్లైన్చేయించాలని అలాగే ఎఫ్.ఆర్.ఎస్,ఎం.డి.ఎం. యాప్ ల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ ,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జగన్మోహన్, నాగేంద్ర చారి,జ్యోతి,ఈర్యా,కుమారస్వామి, రవి,యశోద,రజిత,తేజస్విని, స్వప్న మరియు ఎం.ఆర్. సి. సిబ్బంది అశోక్,స్వప్న మరియు సీఆర్పీ సంపత్,శిల్ప తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ టౌన్ ఉపాధ్యక్షుని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 21 నిజం చెబుతాం గూడూరు టౌన్. టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మండల కుమార్ ప్రమాదవశాత్తు గయాలపాలైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీనాయకులుఈ కార్యక్రమంలో గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి రహీం మండల సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ కాయితోజు. దేవేంద్ర చారి :గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ దోమ సారయ్యటౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ యాదవ్ఎం డి హైమద్. తంగళ్ళపల్లి. సురేష్ తంగళ్ళపల్లి వెంకన్న శనగచర్ల యాకయ్య నిమ్మల యాకయ్య దోంతరబోయిన రంజిత్ తదితరులు పాల్గొని పరామర్శించారు.

## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల అండ



రామగుండం అక్టోబర్ 21 (నిజం చెపుతాం) 50 కేజీల బియ్యం అందజేసిన పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్,ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్ హౌసింగ్ బోర్డు కాలనీ, రామగుండం తేదీ:-21-10-2024 సోమవారం రోజున రామగుండం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ అయ్యవార్ల వీధిలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన,శ్రీమతి సాత్పాడి అరుణ(లేట్) వైఫ్ ఆఫ్ శ్రీనివాస్,వయస్సు:40 సంవత్సరములు.గల మహిళా నేడు జరుగుతున్న దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, నియోజకవర్గ ఫిషరీష్ చైర్మన్,పల్లికొండ రాజేష్ 50 కేజీల బియ్యం అందజేసి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారు మన మధ్యన లేకపోయినా వారి గుర్తులు సజీవంగా మనతో పాటే బ్రతికి ఉంటాయని దైర్యంగా ఉండాలని,అమ్మాయి అబ్బాయి ఇద్దరు పిల్లల చదువు విషయంలో.. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయుండని అన్ని విధాలుగా, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అండగా ఉంటారని,ఈ సందర్భంగా స్వర్గీయ అరుణ మృతి పట్ల సంతాపం ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్,ఎస్సీ సెల్ విభాగం నాయకులు బట్టారి ప్రణయ్,సాదు సత్యనారాయణ, బట్టారి జనార్ధన్, బత్తారి రవితేజ, నర్సింగం,లక్ష్మీపతి, బింగి వంశీ,వాస్తావ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం:పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.**





రామగుండం అక్టోబర్ 21 (నిజం చెపుతాం)పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,కుటుంబ సభ్యులకు పరామర్శ సోమవారం రోజున రామగుండం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన,పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా..ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజీ), మంచిర్యాల కలెక్టర్ దీపక్,పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. పోలిస్ గౌరవందనం తీసుకుని,వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ... వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ,ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారులు 214 మంది పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచిన సీపీ. మంచిర్యాల కలెక్టర్,పెద్దపల్లి డీసీపీ, పోలీస్,ఇతర అధికారులు మరియు సిబ్బంది నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుంది.1959 అక్టోబరు 21న భారత్- చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయి.ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు.అక్సాయ్ చిన్ ప్రాంతం లోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అమరులయ్యారు.భారత దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి,దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భమది.ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశ మయ్యారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారు.వీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 21ని పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటు అమర పోలీసుల వీరల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని,సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళు లర్పిస్తున్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అని వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర. మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం. శాంతిభద్రతల పరిరక్షణలో సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి,తమ ప్రాణాలను పణంగా పెట్టారు.పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,ప్రజల,దేశ రక్షణలో ప్రాణం క%శీ%టే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నాం.శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాం.పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతాం అమరుల కుటుంబాలకు అండగా ఉంటాంత్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి, వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి,వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం అని,ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు. సంస్మరణ దినోత్సవం రోజున పోలీస్ అమరవీరుల పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు.కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ఏసీపీ ఏఆర్ ప్రతాప్,సుందర్ రావు, సీఐ లు,ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్,రిజర్వడ్ ఇన్స్పెక్టర్స్, రామగుండము పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అద్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఎఒ అశోక్ కుమార్, ఎఆర్,సివిల్,వివిధ వింగ్స్,సీపీఓ సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు భరోసా 1962 సిబ్బంది...

**- క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు..**
**- నేరుగా పాడి రైతుల ఇంటి వద్దనే చికిత్స..**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 21(నిజం న్యూస్ )మానవ మనుగడ అత్యవసర ప్రమాదాలను నయం చేయడానికి ఉన్న అంబులెన్స్ సేవల మాదిరిగానే ,మూగ జీవాల ఆపదను ఆదుకునే పశు సంచార వాహన వైద్య సేవలకు గ్రామీణ ప్రాంత పాడి రైతుల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తున్న 1962 సేవలకు అభినందనలు తెలువుతున్న రైతన్నలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 1962 సేవలను నర్సంపేట, నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన సంజీవ్ అనే రైతుకు ఉన్న గేదె కు మాయ వేయక పోవడంతో రైతు 1962 వైద్య సేవలకోసం ఫోన్ చేయగా పశువుల వైద్యులు రమేష్ కస్తూరి,పారవేట్ రాజు, హెల్పేర్ శ్రీనివాస్, కెప్టెన్ కిరన్ లు ఘటన స్థలానికి చేరుకొని అయొక్క గేదె కు చికిత్స అందించడంతో రైతులు1962 అందిస్తున్న సేవలను ప్రశంసించారు.ఉత్తమ సేవలను అందించినందుకు 1962 ఈ ఎం ఈ రాజు కుమార్ వారిని అభినందించారు.

**నియోజక వర్గ ప్రజలు మూగ జీవాల అత్యవసర సేవలు వినియోగించుకోవాలి. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్...**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూగ జీవాల అత్యవసర సేవలకై వైద్య సేవలు అందించాలన్న ఆలోచనతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 1962 పశు సంచార వాహన వైద్య వాహనాన్ని కేటాయించారు. ఇట్టిసేవలు వినియోగించుకునే రైతులు నేరుగా 1962 కి సమాచారం అందించగా నేరుగా ఇంటి వద్దకే వచ్చి,ఆవు,గేదె,ఏద్దు,మేక,గొర్రె,పందులు,పెంపుడు కుక్కలు,పెంపకం కోళ్లు,పెంపుడు పక్షులు మొదలగు మూగ జీవాలకు,పక్షులకు కావాల్సిన వైద్యసేవలు అందిస్తారని అన్నారు.దీనికి 1962 కి సమాచారం ఇవ్వాల్సిన వారు ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం3 గంటల మధ్య సమాచారం అందించిన వారికి మాత్రమే సేవలు అందిస్తారని, ఒకవేళ అత్యవసరం గా ఉన్న చరవాని సమాచారాలకై మరో 30 నిమిషాల వరకు స్పందిస్తారని, ఆ తర్వాత 3 గంటల అనంతరం చేసిన మొదటి నుండి ఆ తర్వాత చేసిన సేవలకై మరుసటి రోజు ఉదయం 7గంటల తర్వాత ముందు రోజు చేసిన భాదితుల క్రమ సంఖ్య ఆధారంగా సేవలు అందించబడుతాయని అప్పటికి ఎవరైనా అత్యవసర సేవలకై కాల్ చేసిన వ్యక్తుల వద్దకే పశు సంచార వైద్య సేవలు అందించబడతుందని శివ కుమార్ తెలిపారు.ఈ ఉచిత పశు సంచార వైద్య సేవలు నియోజకవర్గ గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలు వినియోగించుకోగలరని సూచించారు.

# రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు ఉసురు తగులుతుంది

**- రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే గద్దె దిగాలి.**
**- తక్షణమే రైతుల ఖాతాలలో రైతు భరోసా వేయాలి.**
**- రుణమాఫీ మోసం...రైతు భరోసా బోగస్.**
**- రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్ గద్దె దిగాలి.**
**- రైతులతో పెట్టుకుంటే కాంగ్రెస్ మాడి మసైపోతుంది.**
**- మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తిరగబడాలి.**
**- అబద్ధపు హామీలతో దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాల్సిందే.**
**- కాంగ్రెస్ గెలిస్తే రైతు బంధు బంద్ చేస్తారన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలు నేడు నిజమయ్యాయి.**
**- రైతు భరోసా,రైతు రుణమాఫీ ఎంతమందికి వచ్చిందో అవగాహన లేని మంత్రులు.**
**- ఊక దంపుడు ముచ్చట్లు..ఆచరణకు అమలు కాని హామీలు తప్ప ఈ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదు.**
**- మంత్రి తుమ్మల ప్రకటనపై రెడ్యానాయక్ ఫైర్.**
**- కురవి గుడి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నిరసన ప్రదర్శన.**
**- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డిమాండ్.**



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్ 21:రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే గద్దె దిగాలని,ఇచ్చిన హామీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డిమాండ్ చేశారు.రైతు భరోసా ప్రస్తుత ఖరీఫ్ కు ఇవ్వడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనకు నిరసనగా కురవి మండల కేంద్రంలోని గుడి చౌరస్తా వద్ద సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ...రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దివాళా తీసినట్లు రుజువైందని దుయ్యబట్టారు.వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్ 9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం రూ.30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.క్యాబినేట్లో రూ.27వేల కోట్లు మంజూరు చేస్తున్నట్లు తీర్మానించి, తీరాచూస్తే కేవలం రూ.17వేల కోట్లు ఇచ్చి రైతులను దగా చేశారని ఘాటుగా విమర్శించారు. డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా క్రింద యాసంగిలో ఒక్క ఎకరానికి రూ.7500 వాన కాలానికి రూ.7500 చొప్పున హామీ ఇచ్చి దగా చేశారని అన్నారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం రైతులను నట్టేట ముంచడమేనన్నారు.కౌలు రైతులకు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇవ్వనందుకు ముక్కునేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చి జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆసరా ఫించన్,కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం,మహిళలకు రూ.2500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమేనని విమర్శించారు.వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని గుర్తు చేశారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని ఆరోపించారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని మండిపడ్డారు.రేపు,మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు.మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదని అన్నారు.సబ్ కమిటీ,గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు.ఎద్దు ఏడ్చినా ఏవుసం,రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారని,అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదని హెచ్చరించారు.రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారని ఆరోపించారు.కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి నేడు ఎక్కడ అని ప్రశ్నించారు. మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా అని మండిపడ్డారు. పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారని దుయ్యబట్టారు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదన్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే,లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను గ్రామాల్లో అడ్డుకుంటామని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.రుణమాఫీ,రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభత్వాన్ని వదిలేది లేదన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక లబోదిబో మంటున్న సరైన సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక తీవ్ర ఇబ్బందులు పాలవుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వరి ధాన్యానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా కనీసం మద్దతు ధర పెంచి ఇస్తామని చెప్పిన విధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి రైతులతో చెలగాట మాడితే కాంగ్రెస్ ప్రభుత్వం కాలగర్భంలో కలవడం ఖాయమని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతాంగానికి విశేషంగా మేలు చేయడంతో పాటు ఎన్నో రైతు అనుకూల కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.రైతు బంధు ద్వారా రైతుకు సహాయం అందించి,మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి కాళేశ్వరం జలాలతో ప్రాజెక్టులోకి నీరు వచ్చేట్లు చొరవ చూపించడం వల్ల వరద కాలువలోకి నీరు విడుదల చేయించడం వల్ల గత పది సంవత్సరాలు రైతుల బ్రహ్మాండమైనటువంటి పంటలను పండించి ఆనందంతో ఉన్నారని చెప్పారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కండ్లలో కన్నీళ్లు తీసుకువచ్చే పరిస్థితి వచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య,బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,సొసైటీ కురవి చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామచంద్రయ్య,మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్,మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య,ఉమ్మడి మండలంలోని మాజీ సర్పంచ్ లు,గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# 1/70 జోలికొస్తే సహించం

## - ఈసం సుధాకర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 21 ,(నిజం చెబుతాం )గూడూరు మండలం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది 5వ షెడ్యూలు ఏజెన్సీ గ్రామం మండలం లో1/70 చట్టాలకు విరుద్ధంగా వలస గిరిజనేతర్లు ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం ఆదివాసి చట్టాలను హేళన చేస్తూ కించపరుస్తూ రాజ్యాంగం చట్టాలను చేతిలోకి తీసుకొని రద్దు చేసినం అని మాట్లాడిన గిరిజనతర వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేడు గూడూరు మండలంలోని తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా మాట్లాడిన వలస గిరిజనేతర్లను ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికితరలించాలని వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి ఆదివాసి చట్టాల జోలికి వస్తే సహించేది లేదని ఎంతటి వారినైనా మా చట్టాల జోలికొస్తే తరిమికొడతామని ఆదివాసి ప్రజలు ఏజెన్సీ చట్టాల పైన జాగ్రత్తగా ఉండాలని పిలుపునిస్తున్నాం ఆదివాసి ద్రోహుల్లారా ఖబర్దార్ కొట్టెం ముఖర్జీ తుడుందెబ్బ కన్వీనర్ ఇదంతా రియల్ ఎస్టేట్ మాఫియా పనే భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ఏజెన్సీ ప్రాంతమైనటువంటి గూడూరు మండలం గ్రామంలో వలస గిరిజనేతరుల పంట పొలాలను ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యవసాయ భూములను కబ్జా చేస్తూ అతి తక్కువ ధరలకు సొమ్ము చేసుకుని వెంచర్లు చేస్తూ కోట్లాది రూపాయల సొమ్ము కూడా కట్టుకున్నారని ఏజెన్సీ 1/70 చట్టం రియల్ ఎస్టేట్ మాఫియాకి అడ్డుగా మారిందనే దురుదేశంతో 1/70 చట్టాన్ని తొలగించాలని రద్దు చేస్తామని మాట్లాడడం సిగ్గుచేటని అలాంటి వారిని సహించబమని ఏజెన్సీ నుండి వారిని తరిమికొడతామని పిలుపునిస్తున్నాం పట్టి వ్యక్తుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతాలకు తరలించాలనిడిమాండ్ చేస్తున్నాం పడిగే నాగేశ్వరరావు దొర తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ఏజెన్సీ మండలంలోని మైదానా ప్రాంతంలో నుండి అత్యధికంగా అక్రమంగా భూములను ఎలాంటి 1/70 చట్టానికి విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేసి తొలగించాలని తాసిల్దార్ కు విన్నవించడం జరిగింది లేనిపక్షంలో దశల వారి కార్యక్రమాలు నిరసనలు ఉంటాయని తెలియజేస్తున్నాను కార్యక్రమంలో దొర పటేల్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు బోలి సారయ్య సంఘాల నాయకులు తాటి సునీల్ లింగాల కిరణ్ కొట్టం వజ్ర మంగయ్య సమ్మయ్య మల్లేష్ సురేందర్ స్వామి శ్రీను లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న మొబైల్ ని తిరిగి యజమానులకు అప్పగించిన గూడూరు పోలీసు

## - కానిస్టేబుల్ బి సుమలత ను అభినందించిన సిఐ బాబురావు



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 21(నిజం చెబుతాం) గూడూరు మండలం అయోధ్య పురం మరియు గూడూరు గ్రామానికి చెందిన రేవంత్ మరియు లక్ష్మీనారాయణ మరియు సరోజ, రామ్ దాన్ అనే నలుగురు యొక్క మొబైల్ ఫోన్లు గత కొన్ని రోజుల క్రితం గూడూరు కి వచ్చిన క్రమంలో బస్టాండ్ సమీపంలో వారి యొక్క మొబైల్ ఫోన్లని పోగొట్టుకున్నారు. ఇట్టి విషయాన్ని గూడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, గూడూరు పోలీస్ వారు దానిపై విచారణ జరిపి సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో మొబైల్ ఫోన్ ను కనిపెట్టి ఈరోజు యజమానలు రేవంత్, లక్ష్మీనారాయణ, భూక్య రామ్ దాన్, సరోజ ల కి అప్పగించడం జరిగింది. మొబైల్ కనిపెట్టడంలో కృషి చేసినటువంటి పోలీస్ కానిస్టేబుల్ బి.సుమలతను గూడూరు సీఐ బాబురావు అభినందించారు.

# బాదావత్ రాజు నాయక్ కు డాక్టరేటు



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,21: కురవి మండలం రాజోలు శివారు ఫొలంపల్లి తండాకు చెందిన బాదావత్ రాజు నాయక్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరెట్ అందుకున్నారు.ప్రొపెసర్ వెంకటరమణ పర్యవేక్షణలో సోషియో,ఏకానమిక్ అండ్ పొలిటికల్ ఎం పవర్ మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమేన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరెట్ అందుకున్నారు.భాదవత్ రాజు నాయక్ పొలంపల్లి తండాకు బాధవత్ దేశ్యసాల్కి దంపతుల ఏకైక కుమారుడు ప్రాధమిక విద్య రాజోలు గ్రామంలో పూర్తి చేసి ఇంటర్మిడియట్ మహబూబాబాద్ విజ్ఞాన భారతి కాలేజీలో పూర్తి చేసారు డిగ్రీ మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పూర్తి చేసారు.పిజి,బిఈడి,పిహెచ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేసి ప్రస్తుతం రైల్వేలో ఆఫీస్ సూపరిండింట్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# రోడ్డు వేశారు... తారు మరిచారు



బయ్యారం:అక్టోబర్. 21.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని బాలాజీ పేట గ్రామస్తులు రోడ్డు పై తారు వేయాలని కోరుతున్నారు.ఈ గ్రామం నుండి గురుమేళ్ల, గౌరారం, మహబూబాబాద్ కు వెల్లడానికి ఈ మార్గం ద్వారానే వెళ్ళాలని, రోడ్డును పోసి, దానిపై తారు వేయకపోవడంతో, కంకర మీద నుండి ద్విచక్ర వాహనాలు జారిపడి వాహనదారులకు గాయాలవుతున్నాయని, అలానే స్కూల్ బస్సు క్రింద వ్యక్తి పడి మరణించాడు అని గ్రామస్తులు తెలిపారు. వీలైనంత త్వరగా రోడ్డు నిర్మించాలని కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడు రోడ్డు ప్రస్తావన తీసుకొస్తారని, ఎన్నికలు అయిపోగానే రోడ్డును ఎవరూ పట్టించుకోవట్లేదని, ఎమ్మెల్యే స్పందించి రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామస్తులు తోకల వెంకన్న, సహదేవ్, భీముడు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

## - ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టో బర్ 21,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పరేడ్ కమాండర్ అనిల్ ఆద్వర్యం లో ఉదయం ఎనిమిది గంటలకు స్మ్రితి పరేడ్నిర్వహించారు. ఈ కార్యక్రమానికిమహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్ , ముఖ్యఅతిధిగాహాజరయ్యారుఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరావరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నం అని ఎస్పీ తెలిపారు.అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఎం చేసిన రుణంతీర్చుకోలేమనరు.పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారులడఖ్ లోని అక్సాయ్చిన వద్ద సముద్ర మట్టానికి 16-18 వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాటిస్ప్రింగ్స్ ప్రాంతం, 1959 అక్టోబర్ 21వ తేదిన లడఖ్ సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న 10మంది సి.ఆర్.పి. జవానులు తమకంటే ఎక్కువ సంఖ్యాబలమూ, ఆయుధ బలమూ ఉన్న చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. పూరన్సింగ్, శర్వణ్స్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్బు నోర్బులామా, బేగ్రాజ్, మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు.తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించింది. దేశ గౌరవ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులు తమతోటి జవాన్ల కార్యసాధనకు ప్రేరణలౌతారు. వీరు దేశ ఔనత్యాన్ని, వైభవాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టగలుగుతారు.1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల పోలీసు ఇన్స్పెక్టర్ జనరళ్ల సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటించాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే) గా జరుపుకుంటున్నాం అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొనియాడారు..అనంతరం జిల్లాకలెక్టర్,ఎస్పీ,అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళు లు అర్పించారు.




# గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని తుంగలో తొక్కిన వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## - లంబాడి హక్కుల పోరాట సంఘం, రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21, (నిజం న్యూస్)రాజ్యాంగబద్ధంగా గిరిజన భూములను కాపాడాలని పోరాటం చేస్తున్న ఎల్ హెచ్ పీఎస్ నేత బాణోత్ చందులాల్ నాయక్ ను బెదరిస్తున్న మాఫియా పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.పెద్ద గూడూరు మండల కేంద్రంలో విచ్చలవిడిగా, ప్రభుత్వ అసైన్డ్, చెరువు శిఖము భూములను, 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ ఎస్టేట్ దందాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలనీ మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పెద్ద గూడూరు ఇన్చార్జి బానోత్ చందులాల్ నాయక్,గిరిజన షెడ్యూల్ ప్రాంతమైన పెద్ద గూడూరు మండల కేంద్రంలో యధాచేగా 1/70 చట్టం పిసా చట్టాన్ని ఉల్లంఘించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, చట్ట విరుద్ధంగా ప్లాట్లు చేసి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించిన వారిపై, ఆ భవనాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారుల పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో అలివేలు కి వినతి పత్రం అందజేశారు.అనంతరం సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బాణోత్ చందూలాల్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై గూగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ,రాజ్యాంగ చట్టాలు, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం పిసా చట్టం, అవగాహన లేని కొంతమంది దళారులు ఏజెన్సీని ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారు, వారిపై చర్యలు తీసుకోవాలని,పత్రిక ముసుగులో కొంతమంది, పెద్ద ఎత్తున వసులకు పాల్పడుతూ, ప్రజల పక్షాన ఉండాల్సిన వారు, భూ కబ్జాదారులకు వైపున ఉంటున్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలను అధికారులు కాపాడాల్సింది పోయి, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు .మండల కేంద్రంలో కోడి చెరువు శిఖము, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అక్రమించి ఎలాంటి నాలా పర్మిషన్ లేకుండా పంటలు పండించే సాగు భూములను ప్లాట్లు చేసి అమ్ముతూ, అట్టి భూమిలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం చేసి, కోట్ల రూపాయలు భూకాసూరులు దండుకుంటున్నారని మండిపడ్డారు.ఈ విషయంలో స్థానిక అధికారులకు ఫిర్యాదు చేస్తే చూసి చూడనట్టు వ్యవహరిస్తూ,గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులతో కుమ్మక్కై గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులో నమోదు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు రాందాస్ నాయక్, ఎల్ ఎస్ ఓ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, మంగిలాల్ నాయక్,వీరన్న నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పాడి రైతులకు పశు సంచార 1962 సేవలు ఎంతో మేలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 21:తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు, గ్రామాల్లో పాడి రైతుల మన్ననలు పొందుతూ విరామమెరుగని సేవలు తెలంగాణ మొత్తం అందిస్తున్నాయి. ఒక ఉచిత దయల్ 1962 ఫోన్ కాల్తో అనారోగ్యంతో బాధపడుతున్న లేక ప్రసవ సమస్యలతో ఉన్న మూగ జీవాల చెంతకు పశు వైద్య సిబ్బంది చేరి వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడికక్కడే చికిత్సను అందిస్తున్నారు. ప్రసవ వేదనతో, అనారోగ్యంతో బాధపడుతున్న, ప్రమాదాల్లో గాయపడిన మూగ జీవాలకు తక్షణ వైద్య సేవలు అందిస్తున్నారు. భూపాలపల్లి 1962 సిబ్బంది, ఇటీవల చిట్యాల మండలం, జడలుపేట గ్రామంలో సాయిలు అనే రైతుకు చెందిన గేదెకు డెలివరీలో తీవ్రంగా ఇబ్బంది పడగా పశు యజమాని, వైద్య సేవల కోసం 1962కి ఫోన్ చేయగా పశు వైద్యులు మంజుల, పారావేట్ రమేష్, కెప్టెన్ రాజశేఖర్ లు ఘటన స్థలికి చేరుకుని, ఆ గేదెకి సక్రమంగా డెలివరీ చేసి ఆ దూడని బయటికి తీశారు. 1962 చేస్తున్న వైద్య సేవలను రైతులు ప్రశంసించారు. ఈ



బృందాన్ని భూపాలపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ మరియు ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ అభినందించారు







# మూగ జీవానికి ప్రసవం చేసిన 1962 సిబ్బంది

## - చనిపోయే స్థాయి నుండి రెండు ప్రాణాలు బ్రతికించారు.
## - ఆనందం వ్యక్తం చేసిన రైతు.



ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు మండల కేంద్రంలోని బరిగళానిపల్లి గ్రామానికి చెందిన జీలెందర్ అనే రైతుకు ఉన్న మేకకు ప్రసవ సమయం దగ్గరికి రావడంతో రెండు రోజుల అనారోగ్యంగా మాయ కనపడే విధంగా కనపడింది తన ప్రయత్నం తో ఎప్పటిలాగే ప్రసవిస్తుందనుకున్న రైతుకు ఉదయం చూడగానే పరిస్థితి ఆందోళనగా ఉండి పిల్ల చనిపోయినదనుకుని 1962 కి సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మేక పరిస్థితి ని గమనించి ఎంతో చాకచక్యంగా దాదాపు అర గంట ప్రధమ చికిత్స అందిస్తూ ప్రసవం చెయ్యగా పిల్ల ప్రాణాలతో బయటపడగా ఆ రైతు ఆనందం వ్యక్తం చేశాడు.

## - ఆశలు వదులుకున్నాం, డబ్బు ఆదా అయింది. రైతు:జీలందర్

నాకున్న మేక ప్రసవంలో తల్లి బిడ్డలు చనిపోతాయనుకున్న కానీ డాక్టర్ వచ్చి ఎంతో కష్టపడి ప్రసవం చెయ్యగా తల్లి,బిడ్డా క్షేమంగా ఉన్నాయి, బయట ప్రయివేటు వైద్యులను సంప్రదించగా రెండు వేల రూపాయలు అవుతాయని అన్నారు. స్థోమత లేని నా లాంటి రైతులందరికీ పశు సంచార వాహన వైద్య సేవలు ఎంతగానోఉపయోగపడతాయని రైతు జీలందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో 1962 సిబ్బంది డాక్టర్ ధనుంజయ్,పైలెట్ నవీన్, రైతు కుటుంబ సభ్యులున్నారు.



# అంతర్గామా మండలం లో రైతులు,పాత్రికేయ మిత్రులతో కాంగ్రెస్ పార్టీ సమావేశం

రామగుండం అక్టోబర్ 21 (నిజం చెపుతాం) మాజీ %మీఘా% రైతుల ముసుగులో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి నిరసనగా... అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రైతుల ముసుగులో నీరసనల పేరిట ఉనికి చాటుకునే ప్రయత్నం చందర్ మానుకోవాలి. రైతుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులు ఉన్నారు.కాబట్టే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించింది. నీ నిరసన కార్యక్రమంలో ఎంత మంది రైతులు పాల్గొన్నారు అని ప్రశ్నించారు.రైతుల భూములు లాక్కొని,బునిర్వాసితులకి పరిహారం ఇవ్వకుండా రైతులని ఇబ్బంది పెట్టింది తెరాస పార్టీ కాదా...కాంగ్రెస్ పార్టీ రైతులు 2,00000 లక్షల రుణ మాఫీ చేస్తే మీకు కనపడదా...కేంద్రప్రభుత్వం తీసుకచిన రైతు వ్యతిరేక నల్ల చట్టలకి తెరాస మద్దతుగా నిలవలేదా.ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీళ్లు చుక్క నీరు కూడా ఈ ప్రాంత ప్రజలకి అందించారా..మా ఎమ్మెల్యే 2,0000 ఎకరాలు ఆయకట్టు భూములకి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వాటర్ అందించే పనిలో ఉన్నారు.జెన్కో మూతపడేలా చేసి ఇక్కడి కంపెనీ తరలిపోయేలా చూస్తే, పునరుద్ధారణ కీ పూనుకున్న వ్యక్తి రాజ్ ఠాగూర్.ఐదేండ్లలో నిరుద్యోగుల ప్రాణాలతో చాలగటం ఆడి రైతు బిడ్డల చావుకు కారణం అయిన నీవు రైతులగురించి మాట్లాడటమ సిగ్గు సిగ్గు.అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే ఉన్నారు.వారి మీద,కాంగ్రెస్ పార్టీ మీద,రైతులకిపూర్తి భరోసా ఉంది.నిరసనల హక్కుల గురించి మాట్లాడే అర్హత తెరాస కీ లేదు.పదేండ్లలో విద్యార్థులు ఉద్యమకారులు, నిరసనకారులు నిరుద్యోగులని నిర్భంధం లో పెట్టిన మీకు గుణపాఠం చెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ కుమార్ గౌడ్,డీసీసీ అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం,డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్,మాజీ సర్పంచులు గుంట లక్ష్మణ్,తమ్మనవేలి కొమురయ్య,ఆముల శ్రీనివాస్,కోరండ్ల రవీందర్ రెడ్డి, జూ ల లింగయ్య,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ధారవేణి ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు,గొర్రె చందు,మెరుగు కుమార్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మెహరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కంపల్లి సంతోష్,అప్పల రాజేందర్,బోడకుంట సంతోష్,గుంట సంతోష్,మగ్గిడి సాగర్,దార వేణి పరమేష్,బాణాల అన్ బుజ్జిబాబు,ఘంటసాల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి వ్యాప్తంగా... ఉన్న బదిలీ వర్కర్స్ కి జనరల్ మద్దూరు ప్రమోషన్

రామగుండం అక్టోబర్ 21 (నిజం చెపుతాం) సింగరేణి వ్యాప్తంగా ఉన్న బదిలీ వర్కర్స్ కి జనరల్ మద్దూరు ప్రమోషన్ ఇప్పించడంలో.. ఐ ఎన్ టి యు సి కృషి గమనించ గలరు. కొన్ని సంఘాలు ఐ ఎన్ టి యు సి లెటర్లను,కాపీ కొట్టి ఐ ఎన్ టి యు సి చేసిన పనులను, తామే చేసినట్లు డబ్బా కొట్టుకుంటున్నారు. 190/240 మాస్టర్లు పూర్తిచేసిన బదిలీ వర్కర్స్ కి జనరల్ మద్దూరు ప్రమోషన్ ఇవ్వాలని గుర్తింపు సంఘం ఎన్నికలు కాకముందే, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో.. ఆర్ జీ -వన్ ఏరియాలో ధర్నా కార్యక్రమం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ...అటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు ఏరియాలలో ఐఎన్టియుసి గెలుపొంది.ప్రాతినిధ్య సంఘంగా ఏర్పడిన కార్మికుల అనేక సమస్యలపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ తో.. చర్చించారు. యాజమాన్యాన్ని డిమాండ్ చేసి ప్రకటన కూడా చేపించిన విషయం మీకు తెలిసింది. ఐ ఎన్ టీ యు సి కృషి ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా.. 2,349 బదిలీ వర్కర్స్ ను జనరల్ మద్దూరుగా ఈ రోజే ప్రమోషన్ లెటర్స్ పొందుతున్నారు. కార్మికులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

### - జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంపత్ రావ్.



ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి తో కలసి ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావ్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి పుర్తిసమచారంతో వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (42) దరఖాస్తులు రాగా, అందులో (16) రెవెన్యూ శాఖ, ఉద్యోగం కోసం (6), డబుల్ బెడ్ రూం ఇడ్ల కోసం (5),ఇతర శాఖలకు చెందినవి(15) ఉన్నాయి. స్వీకరించినవాటిని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు జిల్లా వైద్య అధికారి అప్పయ్య, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పశువైద్యశాల అధికారి కొమురయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, యస్ సి కార్పొరేషన్ అధికారి, తూల రవి, బి. సి వెల్పర్ అధికారి, సి హెచ్. రవీందర్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే అధికారి, రాజనర్సయ్య, జిల్లా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోపు విజయ అంతిమయాత్రలో పాల్గొన్న రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జెపాల్ రెడ్డి, నామాల సత్యనారాయణ



నర్సంపేట రిపోర్టర్ అక్టోబర్ 21(నిజం చెపుతాము ) నర్సంపేట మండలం రాజ పల్లె గ్రామానికి చెందిన గోపు విజయ సోమవారం ఉదయం రెండు గంటలకు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి రాజ పల్లె మాజీ సర్పంచ్ సామాజిక కార్యకర్త అయిన నమాల సత్యనారాయణ మరియు బంధుగానం గోపు లచ్చుమ్మ, గోపు మల్లారెడ్డి, గోపు గోపాల్ రెడ్డి ,గోపు సరోజన ,గోపు వెంకటమ్మ, గోపు ప్రమీల, మూస్కుశ్రీనివాస్ రెడ్డి కల్పన, ముస్కు తిరుపతిరెడ్డి రాణి, మేనమామలు మన్నెం సాంబ రెడ్డి, ఎనుగందుల నరసింహారెడ్డి, మల్లారెడ్డి కుమారులు గోపుబాలకృష్ణ, హరికృష్ణ, శివ కృష్ణ భర్త గోపు వీరారెడ్డి తండ్రి ఎడ్ల నరసింహారెడ్డి బాబాయిలు ఎడ్ల రామ్ రెడ్డి, ఎడ్ల సాంబ రెడ్డి ,ఎడ్ల సాయి రెడ్డి తొగారు బుచ్చిరెడ్డి రమాదేవి మల్లాడి శ్యామసుందర్ రెడ్డి రవీందర్ రెడ్డి నల్లా మనోహర్ రెడ్డి విజయ గోలి భూపాల్ రెడ్డి సాంబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి




### - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

సిరిసిల్ల, అక్టోబర్ 21(నిజం చెపుతాం )భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని పిల్లల తల్లిదండ్రులే స్వయంగా డబ్బులు వేసుకొని వేరొక ప్రైవేటుగా ఉపాధ్యాయుని కేటాయించుకొని ఉపాధ్యాయుడికి జీతం ఇస్తున్న పరిస్థితి కొన్ని పాఠశాలల్లో నెలకొందని ఇటీవల డీఎస్సీలో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులు చేరిన కూడా చాలా పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేనటువంటి పరిస్థితి నెలకొందని తద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎక్కువమంది విద్యార్థులు ఉన్నచోట సరిపడ ఉపాధ్యాయులు లేరని ఒక్కరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతోనే పాఠశాల నడుస్తుందని అన్నారు. అలాంటి పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయులను కేటాయించాలని కలెక్టర్ ని కోరగా జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, కుర్ర రాకేష్ , నాయకులు సామల్ల సాయి భరత్, కదారి శివ, దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత భక్తి భావం పెంపొందించడానికి ప్రవచనాలు 7 రోజులపాటు నిర్వహించడం చాలా అభినందనీయం

### - 2వ రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు



వేములవాడ,అక్టోబర్ 21,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలో దువ్వ శ్రీనివాస్ మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో దువ్వ బాంకెట్ హాల్ లో బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే నిర్వహిస్తున్న శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనములు రెండవ రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు.అనంతరం ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు వేములవాడ పట్టణంలో శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనములు 7 రోజుల పాటు నిర్వహించడం చాలా అభినందనీయమని ఆధ్యాత్మికత భక్తి భావం పెంపొందించడానికి జీవితంలో మంచి మార్గంలో నడవడానికి ప్రవచనాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు,నాయకులు,పట్టణ పుర ప్రముఖులు,ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, పెద్దఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ లు పంపిణి

### - కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్



తంగళ్లపల్లి, అక్టోబర్ 21, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల క్రాసింగ్ లో హార్వెస్ట్ మినిస్ట్రీస్ సహకారంతో తిరుపతి మెమోరియల్ స్వింగ్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పిఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో నాలుగు నెలలు శిక్షణ పొంది అనంతరం ట్రైనింగ్ సర్టిఫికేట్ తో పాటు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థిక స్వతంత్ర దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా హార్వెస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కెలెబ్ రాయపాటి, కో ఆర్డినేటర్ జి.శ్రీధర్, పాస్టర్ సామ్యేల్, పూజ, దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సందీప్, సంగ పెద్దలు మాట్ల శంకర్, ఎల్లయ్య, సిరిసిల్ల రాజు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భద్రత కోసం ప్రాణాలను లెక్క చేయకుండా,అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివి


### - జిల్లా కలెక్టర్? ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పోలీస్ సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్? జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్,ఎస్పీ అమరవీరుల స్తుపానికి పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అమరులైన పోలీసుల గౌరవార్థం మౌనం పాటించారు.అమరవీరుల పోలీస్ కుటుంబ సభ్యులకు కలెక్టర్, ఎస్పీలు సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం వ్యక్తగత జీవితాన్ని పక్కన పెట్టి, అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పోలీస్ అమరవీరులకు శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.జిల్లా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం దేశ సరిహద్దుల్లో సైన్యం ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపలా కాస్తుంటే అంతర్గతంగా దేశంలో పోలీస్ లు శాంతిభద్రతలు కాపాడుతున్నారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయడం లేదని తెలిపారు. గత సంవత్సర కాలంలో శాంతిభద్రతలు కాపాడుతూ దాదాపు 250 కి పైగా పోలీసులు ప్రాణాలు కోల్పోయారని వారందరికీ నేడు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళు లు అర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాసు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు డిఎస్పీ వీరా రెడ్డి, ఎస్సైలు,సీఐలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేపు నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల పై అవగాహన సదస్సు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5-00 గంటల వరకు యువతకు స్వయం ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం -అక్టోబర్ 22న నాగర్ కర్నూల్ జిల్లా తేజ కన్వెన్షన్ హాల్ లో జరిగే ఔత్సాహిక పారిశ్రామికవేత్త మరియు ఎం.ఎస్.యం.ఈ అవగాహన సదస్సును నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.మంగళవారము నాగర్ కర్నూలు జిల్లా తేజ కన్వెన్షన్ హాల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం సంబంధించిన మూడు జిల్లాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, నూతన పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఒక మెగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ పై విస్తృతంగా రుణ సదుపాయాలు కల్పిస్తున్నప్పటికి యువతకు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో గ్రౌండింగ్ కాలేకపోతున్నాయని,అందువల్ల గద్వాల వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పించేందుకు ఎం.ఎస్.ఎం.ఈ, ఐ.పీ.ఓ, బ్యాంకింగ్ సంస్థలన్నింటినీ సమన్వయపరిచి యువతకు ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే ఔత్సాహికులకు, శిక్షణ మొదలు రుణ సౌకర్యము అనుమతులు పొందుటకు అదేవిధంగా మార్కెటింగ్ ఏ విధంగా చేసుకోవాలి అనే విషయాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని యువత సద్వినియోగం చేసుకొని తాము ఉపాధి పొందుతూ మరో పది మందికి ఉపాధి కల్పించాలని సదుద్దేశ్యంతో నాగర్ కర్నూలు జిల్లాలోనీ తేజా కన్వేషన్ హాల్లో లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి తో పాటు రాష్ట్ర ఆబ్కారీ,పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,జిల్లా కలెక్టర్లు,శాసన సభ్యులు సైతం పాల్గొనే ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని నిరుద్యోగ యువత హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 8 ఫిర్యాదులు

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం



పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.ప్రజావాణిలో మొత్తం 08ఫిర్యాదులు 6,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 2,కుటుంబ తగదాల ఫిర్యాదులు పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్యాక్స్ సిరిసిల్ల ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ పంపు పునః ప్రారంభం



తంగళ్లపల్లి, అక్టోబర్ 21, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో డీజిల్, పెట్రోల్ బంకును ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, పాలక వర్గ సభ్యులు, ఈ కార్యక్రమంలో భాగంగా, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్స్ గడిల సురేష్, వి శ్రీధర్ రావు, మీరాల భాస్కర్ యాదవ్, బండి దేవేందర్ యాదవ్, సత్తు వెంకట్ రెడ్డి, కొమ్మట పర్శయ్య, గణ్య నాయక్, శెనిగరపు లక్ష్మి సి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతరాష్ట్ర సమితి విద్యార్థి విభాగం స్టిక్కర్లను ఆవిష్కరించిన కంచర్లరవి గౌడ్

### - బిఆర్ఎస్విలో చేరుదాం విద్యార్థి సమస్యలపై ఉద్యమిద్దాం



సిరిసిల్ల, అక్టోబర్ 21(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని స్థానిక సహస్ర జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్వి స్టిక్కర్లను విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేకతలపై బీఆర్ఎస్వి పోరాటం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు గాని ఫీజు రింబార్స్మెంటు విడుదల చేయకపోవడం చాలా దురదృష్టమని విద్యార్థి సమస్యలపై ఎప్పటికప్పుడు ముందుండి పోరాటం చేస్తున్న భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగమని విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అండగా ఉంటదని రాబోయే రోజుల్లో అన్ని కళాశాలలో కమిటీలు,మండల కమిటీలు, పట్టణ కమిటీలు వేయడం జరుగుతుందని విద్యార్థులు పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్విలో చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్,మరియు కోడం వెంకటేశం,ముద్దాం అనిల్ గౌడ్,సాయి,తిరుపతి,భారీ సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

వేములవాడ,అక్టోబర్ 21,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలో బాలానగర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి" వేములవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆది శ్రీనివాస్ ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతును రాజు చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని, పేర్కొన్నారు. సన్న రకం వడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు.దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు.

# 1275 రోజులుగా అన్నార్తులకు అన్నదానం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ,అక్టోబర్ 21,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1275 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ వద్ద రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, వేములవాడ వాస్తవ్యులు వాసాల.భూలక్ష్మి రవీందర్ దంపతులు, జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదాన కార్యక్రమంలో శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ చల్లా సత్తయ్య, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మెహిదీపట్నం డిపోలో వేధింపులకు పాల్పడుతున్న నమ్రత సిఐని సస్పెండ్ చేయాలి



### - టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్...

గండిపేట్, అక్టోబర్ 21 (నిజం చెపుతాం): మెహిదీపట్నం డిపోలో వేధింపులకు పాల్పడుతున్న సీఐ నమ్రతాను సస్పెండ్ చేయాలని టిజేయంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం మెహిదీపట్నం ఆర్టీసీ డిపో ముందు టిజేయంయు ఆధ్వర్యంలో డిపో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కష్టపడి చెమటోర్చి పనిచేస్తున్న మెహిదీపట్నం డిపోలో ఉన్న సిఐ నమ్రత ఆర్టీసీ ఉద్యోగులను అవమాన పరుస్తూ, ఆమె ఆఫీసులోకి చెప్పులు వేసుకుని రావద్దంటూ దుర్భాషలాడుతున్నారని తెలిపారు. అహంకారంగా మాట్లాడుతు అనేక రకాలుగా ఆర్టీసీ కార్మికులను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. సంవత్సరంలో 15 లీవులు ఉంటాయని, ఒక్క లీవ్ అడిగితే ఇవ్వకుండా ఆబ్సెంట్ వేస్తూ రెండు మూడు రోజులపాటు డ్యూటీ ఇవ్వకుండా ఎంక్వయిరీ చేస్తూ చార్జి సీట్లు ఇస్తూ ఇంక్రిమెంట్లు కట్ చేయిస్తూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయిస్తున్నందున ఆమెను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేక డ్యూటీలతో పని భారం పెంచి కార్మికుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రోజుకు 7.30 గంటలు డ్యూటీ చేయాల్సి ఉంటే సిటీలో 10, 12 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందని ట్రాఫిక్ వలన జామ్ అయిపోతే రెండు గంటలు మూడు గంటలు నాలుగు గంటలు ఆలస్యమైన అయినా బస్సులను తిప్పుతు వేధిస్తున్నారని అన్నారు. సిటీ సెక్రెటరీ బుల్లెట్ పాండు మాట్లాడుతూ డిపోలో సీఐ చిన్నచిన్న వాటికి భయభ్రాంతుల గురి చేస్తూ అవమానకరంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమెపై చర్యలు తీసుకోవాలని ఇట్టి విషయంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఎంతమంది ఎక్కిన మేము కష్టపడి పని చేస్తున్నామని అయినప్పటికీ ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పద్ధతి వెంటనే మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయు డిపో కార్యదర్శి వాసుదేవ్, ఉమర్, మల్లేష్, మహిపాల్, దత్తు, ముదిరాజ్, యాకుబ్ ఖాన్, బాలరాజు, సురేష్, రమేష్, శ్రీరాములు, జంగయ్య, హనుమంతు, వెంకటస్వామి, శేఖర్, కిషన్, శ్రీను, కృష్ణ, వెంకటయ్య, యూసుఫ్ ఖాన్, మొగులప్ప, బుచ్చయ్య, సత్తయ్య, యాదయ్య, యాదయ్య గౌడ్, రాజేందర్, వెంకటేష్, దర్శన్, గోవర్ధన్, ఈశ్వర్, గోపాల్, అశోక్, జార్జ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా కేశంపేట మండలం వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కేశంపేట అక్టోబర్ 21 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ స్టాచ్యువద్ద కొత్తగా ప్రారంభించిన స్వాగత్ గ్రాండ్ హోటల్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి తో ముందుకు రానివ్వాలని మాట్లాడారు. లే మామిడి సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. బొదనపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పాఠశాల ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. సంగం అల్వాల్ గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురైన గ్రామాలలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్, పర్వతాలు, మల్లేష్, అనిల్ లక్ష్మణ్, రమేష్, ఆనంద్ రెడ్డి రామకృష్ణ, భీమయ్య మనోహర్ గౌడ్, పాండు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల అక్టోబర్ 21 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని పలుగు తాండ గ్రామపంచాయతీలోని పడమటి తాండకు చెందిన జటావత్ జైపాల్ నాయక్ ఈ సంవత్సరం ఆగస్టు నెలలో హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. ఆయన పిల్లల విద్యాభ్యాసం కొరకు ఆయనతో పాటు కొత్త బ్రాహ్మణ పల్లిలో చదివిన బాల్య మిత్రుల బృందం కలిసి 45 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్టు ఆయన చిన్ననాటి బాల్యమిత్రుడు సూర్య నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాల్యమిత్రులు వారి కుటుంబాని ఎల్లవేళలా అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు భరోసానిచ్చినట్టు సూర్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట శివకుమార్, శ్రీనివాస్, మణిపాల్ నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కపల్లి గ్రామ సిపిఎం కార్యదర్శిగా గంజి యాదగిరి

మాడ్గుల అక్టోబర్ 21 (నిజం చెపుతాం): సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కందుకూర్ జగన్ ఆధ్వర్యంలో మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ సిపిఎం నూతన కార్యదర్శిగా గంజి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు కందుకూరు జగన్ తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని గంజి యాదగిరి తెలిపారు. రైతంగం,కార్మికులు,కర్షకులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య శ్రీధర్ చంద్రయ్య, దేవయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



మహేశ్వరం, అక్టోబర్ 21 ,నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి: ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పహడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ మోసిన్ వయసు 25 సంవత్సరాలు ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. ఇతనికి నాలుగు నెలల క్రితం సనా తో వివాహం అయ్యింది. పెళ్లి అయిననాడు నుండి అతడి భార్య తల్లిదండ్రులు ఎప్పుడూ గొడవలు పడుతుండేవారు. ఆదివారం ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టూ ప్రక్కల, ఇరుగుపొరుగున బంధువుల దగ్గర ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు పహడి షరీఫ్ పోలీసులు తెలిపారు. ఏదైనా ఆచూకీ తెలిసినవారు పహడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

## గీత కార్మికులకు " సేఫ్టీ కిట్స్" లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ్ పథకం ద్వారా మంజూరైన " సేఫ్టీ కిట్స్ " లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ తిరుపతిరెడ్డి, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు వర్కల యాదగిరి గౌడ్, రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా గ్రామీణ యువతకు శిక్షణ అభినందనీయం

### - గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో సమావేశం స్ఫూర్తిదాయకం రాము నాయక్...

మాడ్గుల అక్టోబర్ 21 (నిజం చెపుతాం) గ్రామీణ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇవ్వడం పట్ల రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని మాడ్గుల మండలంలోని కోర్ర తండాకు చెందిన యూఎస్ఏ బెస్ట్ రాయి స్పాట్ గ్లోబల్ ఇన్ కంపెనీ యజమాని రామ్ నాయక్ అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుండి 2,000 మంది నిరుపేద విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ శిక్షణను అందిస్తున్నాననిఈ ప్రయత్నం డిజిటల్ విభజనను తగ్గించడం మరియు ఈ విద్యార్థులు టెక్ పరిశ్రమలో రాణించడానికి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని గవర్నర్‌తో విన్నవించగా ఆయన ప్రభుత్వపరంగా సహాయం అందించడానికి చొరవ చూపిస్తానని చెప్పడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని రామ్ నాయక్ చెప్పారు. (నైపుణ్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం నిబద్ధత) తెలంగాణ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించడం చాలా మందికి వరం లాంటిదని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వంటి రాష్ట్ర కార్యక్రమాలు యువతలో నైపుణ్యం,పరిశోధన మరియు వ్యవస్థాపకతను పెంపొందించడానికి ప్రభుత్వం, విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య సహకారం కోసం ఒక వేదికను సృష్టించాయని రామ్ నాయక్ పేర్కొన్నారు. టాస్క్ గ్రాడ్యుయేట్‌ల కోసం సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ మరియు ఐ ఎస్ బి, ఒరాకిల్ మరియు మైక్రోసాఫ్ట్ %ళి%3) వంటి ప్రఖ్యాత సంస్థల సహకారంతో టెక్నాలజీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్‌లతో సహా పలు ప్రోగ్రామ్‌లను అందిస్తున్నామని చెప్పారు.

## పాలస్తీనపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు ఆదాని సంస్థ తయారు చేసే డ్రోన్ ల సరఫరా ను వెంటనే నిలిపివేయాలి

### - సిపిఎం కార్యవర్గ సభ్యులు వీరయ్య ,జాన్ వెస్లీ.



మహేశ్వరం, అక్టోబర్ 21, నిజం న్యూస్ ప్రతినిధి:సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పహాడిషరీఫ్ లో ఉన్న ఆదాని పరిశ్రమ ముందు నిరసన తెలియజేయ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీని మీద జరుపుతున్నటువంటి దాడిలో నేటికీ 42 వేలకు పైగా ఆదేశ ప్రజలు మరణించారని శాంతియుత చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాల్సిన సమస్యను అమెరికా జోక్యంతో సమస్యను మరింత పెంచి సామ్రాజ్యవాద దురాహంకారంతో జరుగుతున్న దాడిలో భారత ప్రభుత్వం క్షిపణులు సరఫరాకు అనుమతించి ఈజయెల్ దేశానికి ఉపయోగపడుతుంది .దీని వల్ల భారత ప్రతిష్ట దెబ్బతింటుందని తక్షణమే డ్రోన్ల సరఫరా నిలిపివేయాలని భారత ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. పాలస్థిన లో వేలమంది మరణించగా లక్షలాదిమంది గాయపడ్డారని చిన్న పిల్లల సైతం మరణించారని నివసించడానికి స్థలం లేక నిరాశ్రయులై దీన బ్రతుకులు గడుపుతున్నారని అన్నారు .దేశవ్యాప్తంగా ఈ యుద్ధాన్ని ఆపాలని నిరసనలు తెలియజేస్తున్నామని అన్నారు. కానీ ఈ పోరాటంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ రాకపోవడం విడ్డూరమన్నారు. ప్రపంచశాంతికి విఘాతం కలిగించే చర్యల్లో స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, మధుసూదన్ రెడ్డి, జగదీష్, కవిత, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అలువాల రవికుమార్, ఏర్పుల నరసింహ, పి అంజయ్య, శ్యాంసుందర్, డి .కిషన్ సిపిఎం నాయకులు ఏ శేఖర్, కానుగుల వెంకటయ్య, స్వప్న, సుమలత, ఎల్లేష్, మాధవరెడ్డి, తులసి గారి నరసింహ, పెంటయ్య, జనపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



లోకేశ్వర, అక్టోబర్ 21 (నిజం చెబుతాం)లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్. పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనీ 124 మంది లబ్ధిదారులకు చెక్కల పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ , బీజేపీ మండల నాయకులు మాజీ, సర్పంచులు , ఎంపీటీసిలు, మండల నాయకులు , కార్యకర్తలు రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

## జీ.ఓ 29 తక్షణమే రద్దుచేసి, గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి - బిఎస్ఎఫ్ఐ




ముధోల్, అక్టోబర్ 20 (నిజం చెపుతాం) జీ.వో 29 ని తక్షణమే రద్దు చేయాలని బిఎస్ఐ డిమాండ్ చేసింది. సోమవారం బీ.ఎస్.ఎఫ్ ఐ ముధోల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు క్యాస్తా రాజు అన్నారు. వారు మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీ.ఓ 55 తీసుకొచ్చింది. అభ్యర్థుల ఎంపిక 1:100 ఉన్న ప్రక్రియను కాస్త 1:50 కి తగ్గించింది. ఇప్పుడు కాంగ్రెస్ జీ. ఓ 29 కొత్తగా చేర్చి, బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల్ని జనరల్ కేటగిరీలోకి (ఓపెన్ కోట ) ఎంపిక చేయకుండా , రిజర్వేషన్ వరకు మాత్రమే పరిమితం చేస్తూ , మిగతా 50 శాతం జనరల్ కోటా అనగా అగ్రకులాలకు కట్టబెడుతుంది ఈ ప్రభుత్వం. ఇది ముమ్మాటికి రాజ్యాంగబద్ధం కాదు. ఇది రాజ్యాంగ విరుద్ధం మరియు రిజర్వేషన్లకు విరుద్ధం అయిన చర్య. తక్షణమే ఈ జీ.ఓ ని ప్రభుత్వం వెనక్కి తీసుకొని, గ్రూపు 1 అభ్యర్థుల డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా మెయిన్స్ నిర్వహించాలని బి ఎస్ ఎఫ్ ఐ ముధోల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు క్యాస్తా రాజు డిమాండ్ చేశారు.

## మాడ్గులలో రైతన్నల కోసం కదం తొక్కిన బిఆర్ఎస్ నాయకులు

### - ఎన్నికలలో ఇచ్చిన హామీలకు పంగనామం పెట్టిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలంటు నాయకుల నిరసన..



మాడ్గుల అక్టోబర్ 21( నిజం చెపుతాం) :కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడల వల్ల రైతాంగానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు పంగనామం పెట్టి రైతన్నల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులతో పాటు రైతులు అధిక సంఖ్యలో తరలిరావడం కాంగ్రెస్ పార్టీ పతనానికి సూచిక అని మాడ్గుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు. రైతన్నల వ్యతిరేక నినాదాలు తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పై నిరసన కార్యక్రమాలకు కేటీఆర్ పిలుపునివ్వగా సోమవారం నాడు మండల కేంద్రమైన మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసనను తెలిపి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి రైతన్నలు, నిరుద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని తాసిల్దార్ వినయ్ సాగర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కుర్ర శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గౌని లాలయ్య గౌడ్, పార్టీ నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి, కసిరెడ్డి యాదిరెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు సుభాష్, బోరింగ్ శ్రీను, వెంకటయ్య గౌడ్, చంద్రయ్య, ఉడుతల యాదయ్య గౌడ్, పల్లేటి యాదయ్య, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ యాదవ్, నిరంజన్,ఆర్క పల్లి పెద్ద జంగయ్య, శేఖర్ గౌడ్,అల్లాజి యాదవ్, వెంకటయ్య చంటి, రామస్వామి, కోరుకోరు తిరుపతి, బక్కయ్య ల తో పాటు అధిక సంఖ్యలో రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి: సౌత్ అండ్ వెస్ట్ జోన్ డిసిపి చంద్రమోహన్..



గండిపేట్, అక్టోబర్ 21 (నిజం చెపుతాం): ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని సౌతాండ్ వెస్ట్ జోన్ డిసిపి చంద్రమోహన్ పిలుపునిచ్చారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని లంగర్ హౌస్, గోల్కొండ ఇన్స్పెక్టర్లు రఘు కుమార్, సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని తెలిపారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం అత్యవసరమని, అందుకోసం ప్రతి ఒక్కరు యువత రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు, ఇలాంటి రక్తదాన శిబిరాల్లో అందరు పాల్గొని రక్తదానం చేయాలని చెప్పారు, ఈ రక్తదాన శిబిరంలో వికలాంగులు కూడా రక్తదానం చేయడం గొప్ప విషయమని చెప్పారు. ముఖ్యంగా ఇన్స్పెక్టర్ రఘుకుమార్, సైదులు తో పాటు పోలీస్ సిబ్బందిని డీసీపీతోపాటు ఏసీపీ ఫయాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రామాలయం మఠాధిపతి శ్రీ రాహుల్ దాస్ బాబా, స్థానిక నాయకులు పూర్ణచంద్రరావు, ఇంద్రసేనారెడ్డి, అల్వాల రవీందర్ రెడ్డి, ఆకుల గోవర్ధన్ రావు, ఉదయ్ కుమార్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, పాండు కుమార్, శ్రావణ్, ఈశ్వర్ ప్రసాద్, రాహుల్ శర్మ, గంగాధర్, సిద్ధార్థ తదితరులు రక్తదానం చేశారు.

# ఆడబిడ్డల ఆర్థిక అభివృద్ధి నా లక్ష్యం

**- ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

అక్టోబర్ 21 నిర్మల్ బ్యూరో ( నిజం చెబుదాం ప్రతినిధి) పేద బిడ్డల ఆర్థిక అభివృద్ధి నా లక్ష్యం అని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు సోమవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలోషాది ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులనుఆయన పంపిణీ చేశారుఈ సందర్భంగాఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు రైతులకు సకాలంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని డబ్బులు కూడా వెనువెంటనే అకౌంట్లో ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన పేర్కొన్నారు రైతు భరోసా సన్న రకం వడ్లకు బోనస్ ఇప్పిచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు పి ఏ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రావు భైంసామాజీ ఆత్మ చైర్మన్ రవీందర్ రావు లోకేశ్వరం మాజీ సర్పంచ్ శ్రీధర్ తాసిల్దార్ మోతిరామ్ బిజెపి ఓబీసీ మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న జిల్లా కార్యదర్శి నల్ల రమేష్ మాజీ సర్పంచులు సాయన్న భాస్కరులు తదితరులు పాల్గొన్నారు

# వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ సర్కారు చర్యలు నిరసిస్తూ బిఆర్ఎస్ నిరసన



భద్రాచలం అక్టోబర్ 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంతెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు హామీలు నెరవేర్చాలని వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్లకార్డులు చేతపట్టి స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంగ్రెస్ ద్వంద వైఖరి నశించాలని. ఎన్నికల్లో సీట్ల కోసం రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం 8000 ఇస్తున్నది. మేము 15000ఇస్తామని.మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు భరోసా రైతులకు ఎగబట్టి పెట్టుబడి సాయం మరిచి రైతులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ విధాన%శీ% నశించాలని అన్నారు.ఆరు గ్యారెంటీలతో మహిళలకు మాయ మాటలతో గద్దెనీకిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు విస్మరించిందని ఎటువంటి సరదాలు లేకుండా రైతులకు రుణమాఫీ రైతులకు రైతు భరోసా రైతులకు ఎటువంటి సేవలు లేకుండా రైతు బీమా 24 గంటల వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందించాలని లేకపోతే రైతాంగ పోరాటం మరింత బలపడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పోరాటంలో కొట్టుకపోవడం ఖాయమని అన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పార్టీ పడిసిరి శ్రీనివాస్. సీనియర్ నాయకులు బిరబోయిన వెంకట నరసమ్మ. అయినాల రామకృష్ణ .కోలా రాజు .గుంజా ఏడుకొండలు. తూటిక ప్రకాష్.కాపుల సూరిబాబు. బత్తుల నరసింహులు. పసుపులేటి రమేష్ .గోసుల శ్రీనివాస్. రాజుదేవర నాగరాజు.బడిశా నాగరాజు. కావూరి సీతామహాలక్ష్మి పూజల లక్ష్మి .నరసమ్మ .తేల్లం రాణి. సుశీలమ్మ.సలోమి.సలీమా ప్రియాంక.తదితరులు ఉన్నారు.

# పేరూరు గ్రామంలో ప్రజాలతో ముఖాముఖి


**- ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**





భద్రాచలం అక్టోబర్ 21(నిజం చెబుతాం)న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వాజేడు మండలం పేరూరు గ్రామంలో ప్రజాలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి పేరూరు గ్రామం విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని మండల నాయకులు ఘనం స్వాగతం పలికారు.భద్రాచలం టూ వాజేడు వరకు ప్రధాన రహదారి మరమత్తులు చేయాలని స్థానికులు తెలిపారు.మొన్ననే రాష్ట్ర రహదారులుశాఖమంత్రి.కోమటిరెడ్డి వెకటరెడ్డికివినతిపత్రంసమర్పించాను.త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.పేరూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం ఇచ్చి ఆరోగ్యం నయం వరకు చికిత్స పొందాలని తెలిపారు.అనంతరం ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ ను పరిశీలించిన ఎంపీ రఘురాం రెడ్డి



పాలేరు: ఖమ్మం న్యూస్ అక్టోబర్ 21 (నిజం చెపుతాం ) ఖమ్మం రైల్వేస్టేషన్ ను ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి పరిశీలిస్తున్నారు. ప్రయాణికుల విశ్రాంతి హాల్, ఫుట్ వేర్ బ్రిడ్జి, ఎస్క్ లేటర్, ఎలివేటర్ తదితర నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రయాణికుల వాహనాల పార్కింగ్ ప్రదేశ%శీ%, ప్లాట్ ఫామ్ లు, స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశం కలియతిరిగారు. ఈ స%శీ%దర్భంగా సంబంధిత రైల్వే అధికారులకు, నిర్మాణ కాంట్రాక్టర్కు ఎంపీ రఘురా%శీ% రెడ్డి పలు సూచనలు చేశారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన వసతుల కల్పనకు తన పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించి.. రేపు జరిగే దిశా సమావేశంలో కూడా సమస్యల ప్రస్తావన తెస్తానని ఎంపీ అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కా%శీ%గ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి. ముస్తఫా, నాయకులు అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి..

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- పత్తి పంట ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి**

**- పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట చర్యలు**

**- గుర్రాలపాడులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం బ్యూరో అక్టోబర్ 21(నిజం చెపుతాం న్యూస్ )రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు.అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని రావాలని అన్నారు. పత్తి , మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉండవని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని మంత్రి సూచించారు.ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం, రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చున్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుజరాత్ కంపెనీలో బొగ్గు, ఓబి వెలికి తీస్తున్నాయి..

**- తగ్గుతున్న సింగరేణి కార్మికులు పెరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికులు..**

**- మూడవసారి నిర్వాస్తులుగా కొండాపురం ప్రజలు..**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు ఉపరితల గనులలో ప్రైవేట్ కంపెనీలన్నీ గుజరాత్ రాష్ట్రానికి చెందినవని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎంపీ బృందాకరత్ తెలిపారు సోమవారం మణుగూరు ఉపరితల గనులలో సుడిగాలి పర్యటన నిర్వహించారు ఓ సీ2 పని ప్రదేశాలను పరిశీలించారు స్థానిక సింగరేణి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు దుర్గా, మహాలక్ష్మి , వి బి ఆర్, ఎంఐ పిఎల్ కంపెనీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మూడవసారి నిర్వాసిత గ్రామంగా మారనున్న కొంత కొండాపురం గ్రామ ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లన్నీ కూడా 50 ప్రైవేటు 50 సింగరేణి కలసి ఓబి, బొగ్గును వెలికి తీస్తున్నాయని అన్నారు ఉప్రతల గనుల వలన వేలాది ఎకరాలు ప్రభుత్వ, అటవీ శాఖ భూములు ధ్వంసం అయ్యాయి అని అన్నారు 1991 తర్వాత ప్రైవేటీకరణ వేగం విపరీతంగా పెరిగిందన్నారు సింగరేణి సంస్థలలో స్థానిక భూనిర్వాస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు భూములు కోల్పోయి ఉద్యోగులు రాక ఎస్సీ ఎస్టీ మరి పేద ప్రజలు వేలాది మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు ఆదివాసి చట్టాలను ఫిఫ్త్ షెడ్యూల్డ్ అమలు చేయకపోవడం వలన ఈ ప్రాంత గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు గిరిజన చట్టాలు మరియు ఫిఫ్త్ షెడ్యూల్ కూడా అమలు చేయలేదన్నారు గిరిజనులను సింగరేణి సరైన నష్టపరిహారం ప్యాకేజీ ఇవ్వలేదన్నారు ప్రస్తుతం మణుగూరులో అన్ని ఉపరితల గ్రంథంలో గుజరాత్ కు చెందిన కంపెనీలు మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 80 శాతం కార్మికులు ఓబి కంపెనీలలో పని చేస్తున్నారని వారికి సరైన సౌకర్యాలు లేక అధిక పని గంటలు పనిచేస్తున్నారని దాని కారణంగా ఒత్తిడి గురై తీవ్ర ఆందోళనకు చెందుతున్నారు ఒక్క రూములో సరైన వెలుతురు గాలిలేని రూములలో బంధించి ఉంచుతున్నారని అన్నారు వెంటనే కార్మిక చట్టాల అమలు చేయాలన్నారు స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం కొత్త కొండాపురం భూ నిర్వాసిత గ్రామాన్ని పరిశీలించారు మొదటిసారి నిర్వాసితులైనప్పుడు ఎకరానికి 3,500 ఇచ్చారని తెలిపారు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చారని తెలిపారు రెండోసారి మణుగూరు ఓసి కారణంగా కొండాపురం గ్రామం రెండోసారి సరైన ప్యాకేజీ అందక చాలామంది భూములు కోల్పోయారని తెలిపారు ఫారెస్ట్ అధికారులు పోడు భూముల గుంజుకున్నారని తెలిపారు సిపిఎం పార్టీ భూ నిర్వాసితులకు అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైద్రాబాద్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి సింగరేణి కాలరీ స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన వాసవి క్లబ్ రీజియన్ - 7 ప్రాంతీయ సదస్సు



ఇల్లందు అక్టోబర్ 21 (నిజం చెబుతం న్యూస్) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 - %ూ% ,రీజియన్ - 7 ప్రాంతీయ సదస్సు సోమవారం పట్టణంలోని స్థానిక కళాసి బస్తీలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం నందు ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రీజియన్ సెవెన్ లోని ఇల్లందు, గుండాల, వైరా, మధిర మరియు ఎర్రుపాలెం లకు సంబంధించిన ఏడు క్లబ్బులు పాల్గొన్నాయి. గత పది నెలలుగా వాసవి క్లబ్బులు ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలకు గాను రీజియన్ - 7 చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు ల లో బెస్ట్ క్లబ్, బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, బెస్ట్ సర్వీస్ ప్రోగ్రాం, బెస్ట్ స్క్రాప్ బుక్, బెస్ట్ మ్యాన్ మైలేజ్ కేటగిరీలలో క్లబ్బులకు అవార్డులను అందజేశామన్నారు. వివిధ క్లబ్బుల నుండి సుమారు 150 మంది వాసవి క్లబ్ సభ్యులు ఈ ప్రాంతీయ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ దాచేపల్లి సీతారాం, పరిశీలకులుగా చారుగుళ్ళ శ్రీనివాస్, చిదిరాల లింగయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, ధారా నరసింహారావు, గోళ్ళ రాధాకృష్ణ, మాశెట్టి వరప్రసాద్, రీజియన్ చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ, రీజియన్ సెక్రెటరీ తాటిపల్లి సుబ్బారావు, కాన్ఫరెన్స్ చైర్మన్ కండే రమేష్, ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, రామిడి శంకర్, గందే సురేష్, నాగమళ్ళ జయశంకర్, బోనగిరి రమేష్, మేడా రాకేష్ మరియు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, పల్లెర్ల చంద్రశేఖర్, మైలవరపు బసవయ్య, నరేంద్రుల అనుబాబు, చందా భద్రం, ఓరుగంటి పవన్, మానాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

**- సీఎండీ ఎన్.బలరామ్కార్మికుల హర్షం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబరు 21, (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజూమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దుర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ కు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు. కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు.

# రజకులకు రక్షణ చట్టం చేయాలి



**- టి ఆర్ వి ఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజకులకు రక్షణ చట్టం చేసి, భద్రత కల్పించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సంగం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి, ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లలో రజకులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ఉచిత విద్యుత్ ఎల్టి- 2 నుండిఎల్టి-4 కు మార్చాలని, బీసీ రుణాలు వ్యక్తిగతంగా 10 లక్షలు, సొసైటీకి 30 లక్షలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని , ప్రభుత్వ శాఖలలో దోబి పోస్టులను రజకులచే భర్తీ చేయాలని, వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. మల్లేష్ ఎం.బాలకృష్ణ , జ్యోతి ఉపేందర్ , ఎదునూరి మదర్. రాష్ట్ర సహాయ కార్యదర్శి లు పాయిరాల రాములు., కొట్ర నవీన్ కుమార్, కంచర్ల. కుమారస్వామి, మరియాల గోపాల్, సోషల్ మీడియా కన్వీనర్ పి. భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిగొండ రాంబాబు, లలిత, చిట్యాల మంజుల, చారగొండ వెంకటస్వామి, సంజీవ, బాలరాజ్, మైలారం వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు( జనగామ) యాదమ్మ, షాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

## - సీఎండీ ఎన్.బలరామ్ కార్మికుల హర్షం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబరు 21, (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ కు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు. కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుంది. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చు.శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా 662 మంది...జనరల్ మజ్దూర్లుగా అత్యధికంగా శ్రీరాంపూర్ నుంచి 66 మంది ఉద్యోగోన్నత పత్రాలను పొందారు. రామగుండం-1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లి లో 467 మంది బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు. మందమర్రిలో 310 మంది, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు ఏరియాలో 218 మంది, ఆర్జీ-3 ఏరియాలో 50 మంది, కార్పోరేట్ లో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ-3 లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పన జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు.

# ఇసుక మాఫియా కు బ్రేక్ఇసుక మాఫియా కు బ్రేక్

**- ఇసుక మాఫియాకు చుక్కలు చూపిస్తున్న పోలీస్ అధికారులు పరుగులు తీస్తున్న, ట్రాక్టర్లు**
**- అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టాక్టర్లు పట్టివేత**
**- పోలీస్ సిబ్బందిలతో పకడిబందీగా ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న అధికారులు ఏ ఎస్సై రాఘవయ్య,**
**- హరికృష్ణ, రాజు, వీరస్వామి**
**- పర్మిషన్ ఉంటేనే వాగులోకి లేదా పోలీస్ స్టేషన్ కి**



**- సవాల్ విసిరుతున్న ఏ ఎస్ ఐ రాఘవలు**
**- పట్టు బడిన ఇసుక ట్రాకర్లు. పైరవీలు చేస్తే వదిలేది లేదు**

నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 21 పాలేరు,,తిరుమలయపాలెం మండలం సోలిపురం పాలేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను తిరుమలాయపాలెం పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు చాకచక్యంగా వెంబడించి పట్టుకున్నారు. ..పాలేరు వాగు నుండి పట్టపగలే విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక మాఫియా టాక్టర్లు అధికారులు వచ్చిన కంగారులో వారు ఏం చేస్తున్నారో వారే తెలియని అమాయకంలో రైతులకు ఒక్క ట్రిప్పు 1500 చొప్పున ఇచ్చుకుంటూ వస్తున్న ఇసుక మాఫియా ఓనర్లు రోజు 50 ట్రిప్పులు బయటకు అక్రమంగా నడుస్తున్న ఇంతవరకు తెలియని సమాచారం పోలీసులకు ఓ రైతు పైపులు తొక్కయని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రైడ్ చేస్తున్న సమయంలో పంట పొలాల నుంచి పైపులు తొక్కించుకొని పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ల విషయంలో పైరవీలు నడుస్తాయా. కేసు నమోదు చేస్తారా చూడాల్సిందే.

# మహిళా అభ్యున్నతికి పాటుపడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

## - పేద మహిళల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నిజంచెపుతాం ):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కాంప్లెక్స్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సోమవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు వంటి పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళ గ్రామ సంఘాలు లాభాల బాటలో పయనిస్తాయని, తద్వారా ఆయా సంఘాల సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఐకేపీ ద్వారా విరివిగా మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. గత 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిచ్చిందన్నారు. మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. పేదల, మహిళల పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి మహిళల కోసం మరిన్ని పథకాలు తీసుకురావడానికి ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతి గ్రామంలో దాదాపు 70 శాతం మంది రైతులకు పైగా రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా వారికి మరో నెల రోజుల్లో మాఫీ ప్రక్రియ పూర్తి అవుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు సెంటర్లలో వడ్ల కటింగ్ తో రైతులు దారుణంగా మోసపోయి నష్టపోయారని చెప్పారు. అలాంటి పరిస్థితి లేకుండా తాను ఎమ్మెల్యే అయినప్పటి నుండి రైతులకు ఎంతో మేలు చేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్టు తెలిపారు. పేదల కే ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే ఇన్ని సంక్షేమ పథకాలు చేపట్టినప్పటికీ, పదేళ్లపాటు అవినీతిలో కూరుకుపోయి ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు సిగ్గు లేకుండా ధర్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజల్లో ఆ పార్టీ ఉనికి లేకుండా పోతున్న క్రమంలో అబద్దాలను ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, పట్టణ కౌన్సిలర్లు,ఐకెపి బిపిఎం రజని, ఏపీఎం లు శ్రీనివాస్, గీత,మినుపల ప్రకాష్



రావు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ చిలుక సతీష్ ,మండల సమైక్య అధ్యక్షురాల్లు కళ్యాణి, శారద, కౌన్సిలర్లు, తొగర్రాయి గ్రామ ప్రగతి మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ధర్మం యుద్ధం జిల్లా మహాసభ

## - అక్టోబర్ 25న ఉమ్మడి జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక



అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్ వైరా వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దెబ్బెందుల సాయికుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గౌరవిస్తూ ఆగస్టు 1న నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని,గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లలో కూడా ఎస్సీ వర్గీకరణను పూర్తిగా అమలు చేస్తానని అందుకు వెంటనే ఆర్డినెన్స్ కూడా తీసుకొస్తానని నిండు అసెంబ్లీ సాక్షిగా చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా అందుకు విరుద్ధంగా రేవంత్ రెడ్డి తన పరిధిలో ఉన్న విద్యాశాఖలో ఇప్పటికే 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడమంటే మాదిగల గొంతు గోసి మాదిగలకు నమ్మకద్రోహం చేశాడని వాళ్ళు దుయ్య బట్టారు ఇది ముమ్మాటికి మాదిగలకు నమ్మకద్రోహం చేయటమేనని మందకృష్ణ మాదిగ పిలుపునందుకొనిమాదిగ, ఉపకులాల ప్రజలు, ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయించుకునేవిధంగా మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని అందుకు ఈనెల 25న ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహా సదస్సును వేలాదిమంది వచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాకటి వెంకట్ మోదుగు శివ దేవరకొండ చంటి కిన్నెర ఉదయ్ రంజిత్ ప్రదీప్ వికాస్ రాము శివ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- రాచకొండ సి పి సుధీర్ బాబు ఐపీఎస్‌లి,**
**- అంబర్‌పేట సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ నిర్వహణ, రక్తదాన శిబిరం,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 21( నిజం చెబుతాం) పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా రాచకొండ సిపి శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ అక్టోబరు 21న అంబర్‌పేట సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల స్మారక స్తూపానికి, పోలీసు అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, 21 అక్టోబర్, 1959 లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సేనల ఆకస్మిక దాడిలో ప్రాణాలు అర్పించిన పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల స్మారకార్థం దేశవ్యాప్తంగా పోలీసు సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్మరణ దినాన్ని పోలీసు పతాక దినంగా పాటిస్తున్నామని సీపీ గుర్తు చేశారు.దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు.రాచకొండ పోలీసుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ ఆరోగ్య పరీక్షల శిబిరాలు తదితర అనేక భద్రతా చర్యలు చేపట్టామని, రక్తదాన శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.2023 అక్టోబరు 21 నుంచి 27 వరకు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసు పతాక దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, వ్యాసరచన పోటీలు, ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఇతర పౌరులు చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా యాదాద్రి జోన్ లోని 10 మంది అమరుల కుటుంబ సభ్యులు, ఇబ్రహీంపట్నం డివిజన్ లోని ముగ్గురు కుటుంబ సభ్యులు హాజరై అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల కుటుంబాలకు సీపీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారితో మమేకమై, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల అత్యున్నత త్యాగాలను ప్రజలు గుర్తించాలని, సమాజాన్ని నేరరహితంగా ఉంచేందుకు పౌరులు సహకరించాలని సీపీ కోరారు. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో రాచకొండ పరిధిలోని పోలీసు సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో కృషి చేయాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, మల్కాజ్గిరి డిసిపి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి అడ్మిన్ ఇందిరా, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, షీ టీం డిసిపి ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డీసీపీ 1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఎస్ఓటి డిసిపి మురళీధర్, అడిషనల్ డీసీపీలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి. హెచ్.భద్రా రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 21( నిజం చెబుతాం) సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎర్రవెల్లి లోని కెసి నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు,ఈ సందర్భంగా కేసీఆర్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.

# గ్రూపు వన్ అభ్యర్థులకు అత్యంత కీలక సమయంలో అండగా ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ , అక్టోబర్ 21,( నిజం చెబుతాం) నేటి నుండి ప్రారంభం అయిన గ్రూప్ వన్ పరీక్షల కొరకు హైదారాబాద్ కు తరలివచ్చిన అభ్యర్థులకు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించడం జరిగింది,సంవత్సరాల తరబడి అనునిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టి రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాల కొరకు సనద్ధమై 7 రోజుల పాటు సాగనున్న పరీక్ష సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హైదారాబాద్ లో పరీక్ష కొరకు వచ్చే అభ్యర్థులకు మళ్ళీ భోజనం,వసతి విషయంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రశాంత వాతావరణంలో వారు పరీక్షలు రాసేలా ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి చదువులో కష్టం మీది మీకు కావాల్సిన అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని ఆయన చేస్తున్న సహాయం పట్ల ముగ్ధులైన అభ్యర్థులు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎందుకు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు,

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ మధుబాబు

**- రక్తదాన శిబిరంలో పాల్గొన్న తాహసిల్దార్, ఆర్ ఐ లక్ష్మణ్**
**- ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ సేవలను అభినందించిన ప్రముఖులు**



బోనకల్,అక్టోబర్ 21: నిజం చెపుతా%శ%:పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బోనకల్ పోలీస్ శాఖ,ప్రెస్ క్లబ్1 సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని ఎస్సై కె మధుబాబు పాల్గొన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,పిసిసి సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మిషన్ భగీరథ డి.ఈ శ్రీనివాసరావు,ఆర్ఐ జి లక్ష్మణ్,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వారంతా ఎలాంటి అపోహలకు గురి కాకుండా రక్తదానం చేయవచ్చు అన్నారు.ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆర్గనైజర్ ఇరుగు నవీన్ కుమార్,ప్రెస్ క్లబ్1 ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.భవిష్యత్తులో మరిన్ని రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు.రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వివిధ గ్రామాల యవతను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్య అతిథులను ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో షీల్డ్ అందించి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ రక్త దాన శిబిరంలో ప్రెస్ క్లబ్ 1 గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి,కార్యదర్శి యంగల గౌతమ్,ఉపాధ్యక్షులు. సత్యానందం,క్లబ్ గౌరవ సభ్యులు తగరం రమేష్,దారిల్లి రాకేష్ లు పాల్గొని రక్తదానం చేశారు.

# గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన రాచకొండ సి పి సుధీర్ బాబు ఐపిఎస్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 21( నిజం చెబుతాం) సీపీ రాచకొండ, శ్రీ. సుధీర్ బాబు ఐపీఎస్ , ఘట్‌కేసర్‌లోని మేఘా, ప్రిన్స్‌టన్ కళాశాలలను ఉప్పల్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి గ్రూప్-%×% మెయిన్స్ పరీక్షల దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను వ్యక్తిగతంగా సమీక్షించారు, పరీక్షా ప్రక్రియ సజావుగా సురక్షితంగా జరిగేలా సిబ్బందికి సూచనలు చేశారు.

# రెండు దశాబ్దాల కల విజ్జన్న చొరవతో నెరవేరబోతోంది

## - ఓదెల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిజమవుతుంది..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నిజం చెపుతాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఓదెల మండలంలో జీవో నెంబర్ 801 తో 80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించి ఓదెల మండలం రూపునారాయణ పేట నుండి విలసాగరం వరకు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడు తున్నారు.ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వరుసగా నేరవేరుస్తున్న ఎమ్మెల్యే ఓదెల మండల ప్రజలు నిత్యం జమ్మికుంటకు ప్రయాణం చేస్తుంటారు. ఓదెల మండల కేంద్రము నుండి జమ్మికుంట వరకు 27 కిలో మీటర్ల దూరం. ఎమ్మెల్యే చొరవతో రూపునారాయణ పేట వద్ద నూతనంగా నిర్మించబోయే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల 15 కిలో మీటర్లు తగ్గనున్న దూర భారం..హర్షం వ్యక్త పరుస్తున్న ఓదెల మండల ప్రజలు..దద్దమ్మల పాలనలో భ్రష్టు పట్టించిన పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్న ఎమ్మెల్యే విజయరమణ రావు నా పెద్దపల్లి , నా ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం అంటున్న ఎమ్మెల్యే విజ్జన్న..

# ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసిన కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 21( నిజం చెబుతాం) మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ కాలనీలకు సంబంధించి ఐమాక్స్ పోల్స్ సిమెంట్ పోల్స్ మంజూరు చేయవలసిందిగా ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,

# రెండు దశాబ్దాల కల విజ్జన్న చొరవతో నెరవేరబోతోంది

**- ఓదెల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిజమవుతుంది..**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నిజం చెపుతాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఓదెల మండలంలో జీవో నెంబర్ 801 తో 80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించి ఓదెల మండలం రూపునారాయణ పేట నుండి విలసాగరం వరకు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడు తున్నారు.ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వరుసగా నేరవేరుస్తున్న ఎమ్మెల్యే ఓదెల మండల ప్రజలు నిత్యం జమ్మికుంటకు ప్రయాణం చేస్తుంటారు. ఓదెల మండల కేంద్రము నుండి జమ్మికుంట వరకు 27 కిలో మీటర్ల దూరం. ఎమ్మెల్యే చొరవతో రూపునారాయణ పేట వద్ద నూతనంగా నిర్మించబోయే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల 15 కిలో మీటర్లు తగ్గనున్న దూర భారం..హర్షం వ్యక్త పరుస్తున్న ఓదెల మండల ప్రజలు..దద్దమ్మల పాలనలో భ్రష్టు పట్టించిన పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్న ఎమ్మెల్యే విజయరమణ రావు నా పెద్దపల్లి , నా ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం అంటున్న ఎమ్మెల్యే విజ్జన్న..

# రాష్ట్ర క్రీడా పోటీలకు కున్ని పాఠశాల విద్యార్థుల ఎంపిక



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 ( నిజం న్యూస్) జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నారాయణపేట ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సైక్లింగ్ పోటీలలో కున్సీ ఉన్నత పాఠశాలకు చెందిన పవిత్ర, తనుజ, బాబు, తరుణ్, తాయప్ప, మహేష్, కిరణ్ లు అత్యంత ప్రతిభ పాటవాలు చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఫిజికల్ డైరెక్టర్ సౌమ్య తెలిపారు. వీరు నవంబర్ 4 నుంచి 6 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. మారుమూల ప్రాంతమైన కున్సి నుంచి అత్యధిక విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయమని, ఇందుకు కృషి చేసిన %ాణ% ని అభినందిస్తూ.... విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సంతోషి అభిలాషించారు.ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, రమేష్, నరేందర్, ఖాసీం అలీ, ఉష, నరసింహులు, మారెప్ప, రియాజ్, జిందప్ప, నాగేష్... తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**- జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నీలం సంపత్**

వెల్గటూర్ అక్టోబర్ 21( నిజం చెపుతాం )సహనశీలి, మృదుస్వభావి, ఆత్మీయత అనే సహజ గుణాలతో 02.03.1990న ఏర్పడిన ఎస్. పి .ఎల్ టీచర్ గా నియామకం కాబడి, తేది 13.08.1992 న ఎస్. జి. టి గా మారి, విద్యార్థులను ప్రోత్సహిస్తూ, తాను స్ఫూర్తి నిచ్చే విధంగా, సార్ధక నామదేయుడుగా విద్యారంగంలో ప్రభాకరుడు గా ఎం. ఎ , ఎం. ఎస్. సి ,ఇది ఎం. ఈ. డి వంటి ఉన్నత చదువులతో దిన దిన అభివృద్ధితో ఎస్.ఏ (బయో సైన్స్ ) 19.12.2001 గా ఎదుగుతూ, 25.09.2023 న చెగ్యాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, ఎఫ్.ఎల్.ఎన్ నోడల్ అధికారిగా ఒదుగుతూ, అందరివాడిగా ఉంటూనే, కొందరికి మాత్రమే సాధ్యమయ్యే స్థాయికి చేరుకుంటూ, సరిగ్గా వార్షికోత్సవం సందర్భంగా 25.09. 2024 రోజున మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఉన్నత విద్యావంతుడు,బి. ప్రభాకర్ ఎం.ఇ. ఓ. కి వినయపూర్వక శుభాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నీలం సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేంద్ర స్వామి, గోనె సత్తయ్య, నర్మల్ల గంగన్న, మండల శాఖ అధ్యక్షుడు మామిడి శెట్టి సాగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ మహేష్, ఉపాధ్యక్షులు బి గంగరాజం, కార్యవర్గ సభ్యులు ముజాహిద్ అలీ, ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు నాగభూషణం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కవిత, సిఆర్పి వెంకటేష్, ఎమ్మార్సీ సిబ్బంది చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి అంబటి బాపు రాజు పిలుపు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 21,( నిజం చెబుదాం)ఈ నెల 23న బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలను నీలం రాజశేఖర్ రెడ్డి భవన్, కాప్రలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు,జిల్లాలో ఉన్న 15 మండలాల నుండి బీసీ ప్రతినిధులు, బీసీ నాయకులు అధిక సంఖ్యలో ఈ మహాసభలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు,ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు,ఎన్.బాలమల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి పాల్గొంటున్నారని తెలిపారుఈ మహాసభలో ముఖ్యంగా బీసీ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ, స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి గ్రామ పంచాయితీ సర్ పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో గత 7, 8 నెలల నుండి అధికారుల పాలనతో ప్రజా అభివృద్ధి సంక్షేమ%వ్ర% కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని,అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు,బీసీ ల అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశల కోసం, తదితర సమస్య పరిస్కారం కోసం సమావేశంలో చర్చింది భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, మేడ్చల్ జిల్లాలోని మండల, గ్రామాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నెల 23 న నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ కాప్రలో జరుగు బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలనీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కే ప్రమీల, జిల్లా కోశాధికారి అంబటి బాపురాజు సిపిఐ పార్టీ మేడిపల్లి మండలం కార్యదర్శి రచ్చ కిషన్, తెలిపారు,

# ఎన్.ఈ.పి అమలు చేయవద్దని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నిజం చెపుతాం):- అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పెద్దపెల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నూతన జాతీయ విద్యా విధానం 2020ను అమలు చేయ్యవద్దని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 అమలు చేయడం ద్వారా యూజిసి నిధులు వస్తాయని, ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, నేడు దేశంలో నూతన జాతీయ విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటీలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని, ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని,కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆర్.ఎస్.ఎస్ నేపథ్యం ఉన్న వారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం నిధులు కేటాయింపులు చేయకుండా,



జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.నూతన విద్యావిధానం వల్ల విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తోత్తుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్గేవార్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని ఆయన అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని ఆయన హెచ్చరించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్, గాజుల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నిజం చెపుతాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రికా మరియు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయలేదని బి.ఆర్.ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని విమర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే పత్రికా మరియు మీడియా సమావేశంలో మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు. రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, 7 విడతల వారీగా చేయడంతో, చేసిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోలేదన్నారు. 2018 ఎన్నికల సమయంలో, 2019లో రుణమాఫీ చేస్తామని, అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రభుత్వం 2021 వరకు రుణమాఫీ ఊసే ఎత్తలేదన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల చేసిన రుణమాఫీ 50 శాతానికి మించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి



20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ? 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు. అబద్ధాలు చెప్పడం, మోసం చేయడంలో ఆ పార్టీకి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వచ్చుని అన్నారు.ఈ పత్రికా సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశం

**- ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం,**

**- మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్ప అక్టోబర్ 21,( నిజం చెబుతాం)రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు పోలేపక అంజయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ,ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సోషించారు. ప్రభుత్వ




ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పోలేపాక అంజయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,రాయని ఉదయ్ కిరణ్ అనిల్ గుప్తా ,నల్లగొండ సమ్మయ్య, శ్రీనివాస్, నరేందర్ , మల్లికార్జున్ ,మల్లేష్, జానీ ,కిషోర్ రాజేష్ ,జోసఫ్, కాంతారావు , జెమినీ ,రమేష్ రాజయ్య, శ్రీకాంత్ ,వేణు ,సుధాకర్ ,అఖిల్ జెమిని, వెంకట్ ,సుదర్శన్, శ్రీను రెహముద్దిన్ ,మహిళా నాయకులు నిర్మల ,యాదక్క, ఎల్లక్క ,శిరీష, జ్యోతి ,సరళ స్వప్న, రజిత , స్వర్ణ ,రేణుక పాల్గొన్నారు

# వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల లక్ష్మి, శేషారెడ్డి

అల్లాదుర్గం అక్టోబర్ 21 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం. అందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల లక్ష్మీ శేషారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సూచనల మేరకు ఈ కమిటీని ప్రభుత్వం ఖరారు చేసింది. వైస్ చైర్మన్ గా మన్నె ఈశ్వరయ్య తో పాటు16 మంది డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను మార్కెట్ కమిటీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. చైర్మన్ ఎన్నికకు కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కమిటీకి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసిన కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 21( నిజం చెబుతాం) మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ కాలనీలకు సంబంధించి ఐమాక్స్ పోల్స్ సిమెంట్ పోల్స్ మంజూరు చేయవలసిందిగా ఎల్ బి నగర్



జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

**- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 21( నిజం చెబుతాం)కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ కి చెందిన కుంచం నర్సయ్య కుమారుడు కుంచం గీత కృష్ణ ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మల్ లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/- రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులుబద్రిద్దిన్ ,ఇంద్రయ్య , బంక వెంకటేష్ , శ్రీకాంత్ గౌడ్ , ప్రసాద్ ,మధు , గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ , అక్టోబర్ 21,( నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయా శక్తుల కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని త్యాగ రాయ నగర్ లో 30 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షి పురం లో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ అక్టోబర్ 21(నిజం చెబుతాం)సోమవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, కామాక్షి పురం లో యుజిడి లైన్ వాటర్ లైన్ గురించి, రోడ్ల గురించి కాలనీకి సంబంధించిన వివిధ సమస్యల పై డి ఈ నాగమణి, వాటర్ డిపార్ట్మెంట్ ఏఈ రవీందర్, కిషన్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకొని అధికారులకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించడం జరిగింది, కార్పొరేటర్ కి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దుర్గేష్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్ చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

# అల్లాదుర్గం గ్రామంలోకి వెళ్లే రోడ్డు బాగు చేయించాలని ప్రజావాణిలో వినతి




అల్లాదుర్గం అక్టోబర్ 21 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం. జాతీయ రహదారి నుండి అల్లాదుర్గం గ్రామం లోకి వెళ్లే రహదారిని బాగు చేయించాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం ఎన్ హెచ్ 161 జాతీయ రహదారి కమాన్ నుండి గ్రామంలోకి వెళ్లే బిటి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో వాహనదారులు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన రెండు వరుసల ఈ రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో బీటీ రోడ్డును రెన్యువల్ చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని తహసీల్దార్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు.